ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
ప్రభాత వార్త
సోమవారం 11, డిసెంబర్ 2023 | 16 పేజీలు



నేడు భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో గోదావరి నదీ హారతి

16వ పేజీలో...



## భద్రాద్రి ఆలయం.. మత సామరస్యానికి ప్రతీక

ప్రజల ఇష్టాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ పాలన ఉంటుంది

భద్రాద్రి రాముని సేవలో డిప్యూటీ స్పీకర్ భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల, పొంగులేటి

**భద్రాచలం, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రజల ఇష్టాలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం సాయంత్రం భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారిని భట్టి విక్రమార్క, రెవెన్యూ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

2లో..



# ఇది ప్రజా ప్రభుత్వం

**ఖమ్మం, డిసెంబర్ 10, ప్రభాతవార్త :** కాంగ్రెస్‌ది ప్రజా ప్రభుత్వమని, ప్రజల అభీష్టం మేరకు ప్రభుత్వం కొనసాగుతుందని డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఇచ్చిన మాటను 100 రోజుల్లో నిలుపుకుంటామని, పదవి ప్రమాణం చేపట్టిన 2రోజుల వ్యవధిలోనే 2గ్యారంటీ పథకాలను అమలు చేసి చూపించామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు పదవి బాధ్యతలు చేపట్టిన తొలిసారిగా జిల్లాకు విచ్చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముగ్గురు మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు మాట్లాడారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తొలి5 100 రోజుల్లో ఇచ్చిన 6గ్యారంటీల హామీలను అమలు చేస్తామని, ఇచ్చిన మాటను విశ్వసించి రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల కోసమే సంపద సృష్టిస్తామని రాష్ట్ర వనరులు రాష్ట్ర అభివృద్ధికి వెచ్చిస్తామని, సృష్టించిన సంపద ప్రజలకు పంచుతామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 2రోజుల్లోనే 6గ్యారంటీ పథకాలను 2గ్యారంటీలు అమలు చేసి చూపించామన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచితంగాప్రయాణ సౌకర్యం కల్పిస్తామని చెప్పినట్లుగానే

సంపద సృష్టిస్తాం... ప్రజలకు పంచుతాం

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

తెలంగాణలో ప్రజల సొమ్ము దోచుకున్నారు....!

దోచుకున్న సొమ్ము రికవరీ చేయిస్తాం

2 రోజుల్లోనే 2 పథకాలు అమలు చేశాం

రాష్ట్ర రెవెన్యూ హౌజింగ్ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

గోదావరి జిల్లాలతో ప్రజల కాళ్ళు కడుగుతాం

ప్రజలు తమ ఎత్తుకునే పనులే చేస్తాం

వ్యవసాయ చేనేత సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

జిల్లా తొలిసారిగా ముగ్గురు మంత్రుల పర్యటన

జిల్లా సరిహద్దు నాయకన్‌గూడెం నుంచి భద్రాచలం వరకు ర్యాలీ



## ముగ్గురు మంత్రులకు.. ఘన స్వాగతం

మంత్రి హోదాలో తొలిసారి జిల్లాకు వచ్చిన భట్టి, పొంగులేటి, తుమ్మల

పూల వర్షం కురిపించిన అభిమానులు



9వ పేజీలో...

## మంత్రులకు ఘన స్వాగతం

# పామాయిల్ మొక్కలకు అవినీతి చీడ

సీడ్‌లింగ్స్ కొనుగోళ్ళలో గోల్‌మాల్ జరిగిందా

విదేశీ లావాదేవీల్లో లోగుట్టు దాగున్నదా

రూ.కోట్ల నిధులు దారిమళ్ళినట్లు అనుమానాలు

నర్సరీల్లో చావుమొక్కల శాతమెంత

ఉన్నతస్థాయి విచారణకు రైతు సంఘాల డిమాండ్

**అశ్వారావుపేట-ప్రభాతవార్త** బిఆర్ఎస్ సర్కార్ ఇంటికెళ్ళిపోయాక.,పలు కార్పొరేషన్లలో అనేక అక్రమాలు వీధినపడుతున్న సంగతి తెలిసిందే. ఫైళ్ళకు ఫైళ్లే తగలబడటమో., లేక మాయమవడమో గమనిస్తున్నాం. ఇదే వరుసలో తెలంగాణా ఆయిల్‌ఫెడ్ కూడా నిలబడి ఉన్నదనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఇప్పటికే ఈ విభాగంలో సిద్దిపేట పామాయిల్ ఫ్యాక్టరీ టెండర్ వివాదం.,ఫెడరేషన్ ప్రతిష్ఠ కోర్టుకెక్కగా, తాజాగా పామాయిల్ మొక్కల కొనుగోళ్ళ-



2లో..

పెంపకాల్లో పెద్దఎత్తున అక్రమాలు జరిగినట్లు కొందరు రైతు సంఘ ప్రముఖులు

# భద్రాద్రి ఆలయం మత సామరస్యానికి ప్రతీక

(మొదటి పేజీ తరువాయి..)

నాగేశ్వరరావు సాంప్రదాయబద్ధంగా దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం లో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు మంత్రులకు వేదాశీర్వచనం అందజేశారు. అదేవిధంగా కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి భద్రాచల శ్రీసీతారామ చంద్ర స్వామి వారి మెమోంటోను, శ్రీస్వామి వారి ప్రసాదాన్ని వితరణ గావించారు. అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడుతూ .. భద్రాద్రి శ్రీసీతారాములచంద్రస్వామి వారి దేవస్థానం మతసామరస్యానికి ప్రతీక అని అన్నారు. రాముల వారి పెళ్ళికి ముస్లీం రాజు అయిన తానీషా ప్రభువు ముత్యాలు తలంబ్రాలు పంపి మతసామరస్యాన్ని కాపాడుతూ లౌకిక వాదాన్ని పెంపొందించారన్నారు. తమ ప్రభుత్వం దేశంలో లౌకికవాదం ఎల్లప్పుడు విలసిల్లాలని కోరుకుంటుందని అన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన తమ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని, ప్రజా పాలన ప్రభుత్వమని అన్నారు. ప్రజలకు జవాబుధారీగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారానికి ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని తెలియజేశారు. ఈ దేశాన్ని, రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉంచాలని రాముల వారిని వేడుకున్నామని పేర్కొన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి భద్రాద్రి దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తామని వెల్లడించారు.



# ముగ్గురు మంత్రులకు ఘన స్వాగతం

ఖమ్మం, ప్రభాతవార్త

మంత్రి హోదాలో తొలిసారి ఉమ్మడి జిల్లా పర్యటనకు వచ్చిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలకు అభిమానులు, కార్యకర్తలు జిల్లా సరిహద్దు కూసుమంచి మండలం నాయకన్‌గూడెం వద్ద ఆదివారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గజమాలతో సత్కరించారు. ఉమ్మడి జిల్లా నుంచి వేలాదిగా తరలిచ్చిన కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తల హర్షధ్వనాల మధ్య ప్రచార రథంపై మంత్రులు ప్రజానీకానికి అభివాదం చేస్తూ ముందుకు సాగారు. అంతకు ముందు నాయకన్‌గూడెం బస్టాండ్ సెంటర్‌లోని గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, జారె ఆదినారాయణ, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, మద్దినేని బేబీ స్వర్ణకుమారి, తుంబూరి దయాకర్‌రెడ్డి, తుమ్మల తనయుడు యుగందర్, రామ్మూర్తి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇది ప్రజా ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి..)



అమల్లోకి తెచ్చామని, అత్యంత ముఖ్యమైన ఆరోగ్యశ్రీ పథకంలో రూ. 10లక్షలకు వైద్య సదుపాయం కల్పిస్తూ ఆ పథకాన్ని ప్రజల ముంగిటకు తీసుకొచ్చామని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ, చేనేత , సహకార శాకల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.... ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, ప్రజలు తల ఎత్తుకునే పనులే చేస్తాం తప్ప తల దించుకునే పనులు కాంగ్రెస్ పార్టీ చేయదన్నారు. రాష్ట్ర రెడిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఆర్ధిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆశీస్సులతో వ్యవసాయ శాఖ మంత్రిగా సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసి గోదావరి జలాలతో ప్రలజ కాళ్ళు కడుగుతామని అన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన వచ్చిందని దీనిని చూసి ఓరవ్వలేని కొందరు విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎంత కష్టమైనా ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.... గత ప్రభుత్వం ప్రజల సొమ్మును కొళ్ళగొట్టి దోచుకుందని, దోచుకున్న సొమ్మును కాంగ్రెస్ ప్రభుత్వం రికవరీ చేస్తుందన్నారు. మాజీ మంత్రి హరీష్‌రావు అజ్ఞానులుగా మాట్లాడుతున్నారని, తమ అధికారంలోకి వచ్చి 2రోజులు కాకమునుపే ఇచ్చిన హామీలు అమలు చేయాలని పేర్కొనడం హాస్యస్పదమని, ఆయనకి కాస్త జ్ఞానం ఉండాలని దుయ్యబట్టారు. తెలంగాణలో ప్రజల సొమ్మును దోచుకున్నదే కాకుండా అడ్డగోలుగా మాట్లాడితే ప్రజలు సహించే పరిస్థితుల్లో లేరని, కాస్త ఓపిక ఉండాలని చురకలు వేశారు. తమ అధికారంలోకి వచ్చాక 2రోజుల వ్యవధిలోనే 6గ్యారంటీ పథకాలకు 2గ్యారంటీ పథకాలను అమలు చేసి చూపించామని తెలిపారు. ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడితే మంచిదని మాజీ మంత్రి హరీష్‌రావును ఉద్దేశించి అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు వారి సమస్యల పరిష్కారానికి కృత నిశ్చయంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ముగ్గురు మంత్రులు పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం ఖమ్మం జిల్లాలో పర్యటించారు. జిల్లా సరిహద్దు నాయకన్‌గూడెం నుంచి ఖమ్మం మీదుగా భద్రాచలం వరకు ర్యాలీ కొనసాగింది. తొలిసారిగా జిల్లాకు విచ్చేసిన ముగ్గురు మంత్రులకు ప్రజలు కాంగ్రెష్ పార్టీ అభిమానులు అడుగు అడుగున నీరాజనాలు పలికారు. జిల్లాలో ఒక పండుగ వాతావరణం తలపించే విధంగా వీరి పర్యటన కొనసాగింది. ముగ్గురు మంత్రుల పర్యటన సందర్భంగా పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు.

# పామాయిల్ మొక్కలకు అవినీతి చీడ ??

(మొదటి పేజీ తరువాయి..)

అనుమానిస్తున్నారు. దీనిపై కొందరు సమాచార హక్కుచట్టం ద్వారా ఇన్‌ఫర్‌మేషన్ తీసుకున్నారు. దీని ఆధారంగా విశ్లేషించినప్పుడు అనేక ఆసక్తికర అంశాలు బయపడుతున్నాయి. ఒకటికాదు రెండు కాదు ఇది రూ.కోట్ల ఖరీదైన వ్యవహారం. రైతు శ్రమకు సంబంధించిన అంశం.

**ఒక కోటి 20 లక్షల మొక్కల లెక్కలెక్కడ ?**

ఐదారేళ్ళ క్రితం దాకా పామాయిల్ మొక్కలను ఆయిల్‌ఫెడరేషన్ నర్సరీలోనే పెంచేవారు. ఆ తరువాత రైతులనెత్తినెక్కి పెత్తనాలు చేసే వ్యక్తులు కొందరు ఇందులోకూడా ప్రైవేటు భాగస్వామ్యాన్ని చొప్పించారు. రాష్ట్రమంతా పామాయిల్ తోటలను పెంచేయాలంటూ దీన్నో ఉద్యమంలా ప్రచారం చేసి.,ఇందుకుగాను "ఒక కోటి20లక్షల" సీడ్‌లింగ్స్ అభివృద్ధికి రూ.కోట్ల ఫెడరేషన్ సొమ్ముల్ని వెచ్చించారు. సాధారణంగా పూర్వం మనం వీటిని కోస్టారికా(అమెరికా) నుంచి దిగుమతి చేసుకునేవాళ్ళం. కానీ కొత్త పెత్తందార్లు ఇండోనేషియా–మలేషియాలకు కూడా పెద్దఎత్తున ఆర్డర్లిచ్చారు. రాష్ట్రంలో అశ్వారావుపేట–రేగళ్ళపాడు (ఖమ్మం)–హరిపిరాల(తొర్రూర్)–యెల్లమల(జనగాం)–పాలడుగు(మోత్కూర్ యాదాద్రి)– రంగనాయకసాగర్., ములుగు.,యెల్లాయగూడ (సిద్దిపేట)– ప్రాంతాల్లో కొత్తగా నర్సరీలకు అనుమతులిచ్చారు. ఇందులో కొన్ని ఫెడరేషన్ ఆధ్వర్యంలోనే ఉండగా.,ప్రైవేటుకి తొలిసారిగా ద్వారాలు తెరిచారు. 2022–2023 సంవత్సరాలకు గాను 1.20కోట్ల స్ప్రౌట్స్ కొనుగోలు చేశారు. మన భారతదేశానికి విదేశాలనుంచి దిగుమతి అయిన సీడ్‌లింగ్సలో ఇది 80శాతం కావడం గమనార్హం.

**అసలు వివాదమేమిటి ?**

నిజానికి కనీసం ఓ ఏడాదిముందర తమకు ఎన్నిలక్షల సీడ్‌లింగ్స్ కావాలో ఇండెంట్ ఇవ్వాలి. దాన్ని ఆయా దేశాలు సరిచూసుకుని వాళ్ళ ఫీజిబిలిటీ బేరీజు వేసుకుని అన్ని లక్షలు సరఫరా చేయడానికి అన్ని ఏర్పాట్లూ చేసుకుంటారు. ఆతరువాత డబ్బు కట్టమని చెప్పాక పేమెంట్లు ఇచ్చి సరుకు తెచ్చుకోవాలి. ప్రాధమికంగా ఇది ప్రొసీజర్. ప్లానాఫ్ఏక్షన్

**మరి ఇందులో అనుమానాలేంటి :**

ఏమాత్రం ముందుగా ఇండెంట్ పెట్టలేదని.,అలాంటప్పుడు కోటికి పైగా సీడ్‌లింగ్స్ ఆయా దేశాలు ఎలా సరఫరా చేశాయనేది అనుమానం. ఇదే నిజమైతే జన్యుపర నాణ్యతకల్గిన అంట్లుకాకుండా హరీబురీగా రూ.కోట్ల సొమ్ముని పొందేసి పనికిమాలినదంతా మనకు తోసేశారా అనేది కొందరు రైతు సంఘ నాయకుల ప్రశ్న. తద్వారా పెద్దఎత్తున కమీషన్లు దండుకున్నారనేది ఆరోపణ. కేవలం మూడు మాసాల వ్యవధిలోనే సరుకును దిగుమతి చేసేసుకున్నారనేది వీళ్ళ వాదన. ఇందులో ఎంతవరకూ నిజాలున్నాయో టిఎస్ ఆయిల్‌ఫెడ్ ప్రతీ అంశాన్నీ రైతులముందుంచితే అనుమానాలు తొలగిపోతాయి.

**మోర్టాలిటీ శాతమెంతో వెల్లడించాలి :**

పూర్వం 2000 సంవత్సరంలో అశ్వారావుపేట ఆయిల్‌ఫెడ్ నర్సరీలో పామాయిల్ అంట్లు పెంచినప్పుడు 15శాతం మోర్టాలిటీ (మోర్టాలిటీ అంటే చావులు అన్నమాట) రేటుని అధికారికంగా అనుమతించిన సందర్భంలో ఒక ఆసక్తికర పర్యవసానం జరిగింది. నాటి హార్టికల్చర్ కమీషనర్ రాజీవ్‌ఆచార్య ఈ 15శాతం చావుల్ని అంగీకరించలేదు. ఈశాతాన్ని ఇంకా బాగా తగ్గించేందుకు ఆయన శాస్త్రీయంగా విశేష కృషి చేశారు. ఇది ఇప్పుడు ఎందుకు చెబుతున్నామంటే.,ఇప్పుడు ఈ 1.20కోట్ల అంట్ల పెంపకాల్లో చావు మొక్కల శాతం చాలా ఎక్కువగా ఉన్నదట. నిజమెంతో తెలియదు గానీ కొన్ని నర్సరీల్లో 30శాతానికి పైగా ఉందంటున్నారు. దీంతో రైతుల్లో కలిగే అనుమానాలు ఇలా ఉన్నాయి.



**రైతులు ప్రశ్నిస్తున్న అంశాలివి :**

మోర్టాలిటీ రేటుని అధికంగా చూపించి.,మొక్కలను అధిక ధరలకు అమ్ముకుని అక్రమాలకు పాల్పడ్డారనేది వారి అనుమానం. అంతేకాదు హడావిడిగా విదేశాలనుంచి తెచ్చుకున్న దాంట్లో జన్యుపర లోపాలుండటంతో కూడా ఇలాంటి భారీ నష్టం జరిగిఉండవచ్చునేది దాని సారాంశం. "స్ప్రింగ్–తంబా" రకాలు కోస్టారికా.,"సిరాడ్–యాంగాబీ" ఇండోనేషియా.,"ఎంఎల్–161" రకం మలేషియా దేశాలనుంచి తెచ్చుకున్నారు. ఇందులో చాలా ప్రదేశాల్లో రైతులు తోటల్లో నాటిన వాటిల్లో అధికంగా "ఆఫ్‌ప్లాంట్స్" వచ్చి రైతులు అవస్థలు పడుతున్నట్లు వార్తలు అందుతున్నాయి. ప్రధానంగా సత్తుపల్లి ప్రాంతంలో కొందరు ప్రముఖ రైతులు ఇబ్బంది పడుతున్నట్లు సమాచారం. దిగుబడులు లేకపోవడంతోపాటు మొక్కలు బాగా ఎత్తుకు ఎదిగిపోతున్నాయట. అసలు విదేశాలనుంచి వచ్చిన సరుకు ఎంతవరకూ నమ్మదగినదో ఫెడరేషన్ చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. ఇంత పెద్దమొత్తంలో సీడ్‌లింగ్స్ కొనుగోలు చేసినప్పుడు కనీస కన్సెషన్ ఇవ్వకుండా మననుంచి ముక్కుపిండి మరీ విదేశాలు డబ్బులు వసూలు చేశాయని, ఈ మొత్తం లావాదేవీల్లో అసలు ఏం జరిగిందో స్టెప్‌వారీగా వివరాలు బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. నర్సరీల లీజులు–కాంట్రాక్టర్ల వ్యవహారాలు–పాలీహౌస్‌లు–బోర్‌వెల్‌నిర్మాణాలు–స్ప్రింక్లర్లు– నీటి పరీక్షలు–మ్యాన్‌పవర్–ఏ నర్సరీలో ఎంత మోర్టాలిటీ వచ్చింది–ఏ జిల్లాలో ఎన్ని ఎకరాల్లో మొక్కలు నాటారు–ఇందులో ఎన్ని తోటలు నిర్వాకమయ్యాయి–అనే అంశాలపై రేపటినుంచీ ప్రభాతవార్త సమగ్ర సమాచారాన్ని అందించనున్నది. "అవినీతి చీడ" అనే శీర్షిక పెట్టింది కేవలం రైతులు వ్యక్తం చేస్తున్న అనుమానాలతో మాత్రమే. ఈ సందేహాల నివృత్తికోసం ఫెడరేషన్ స్పందించి ఇవేమీ నిజంకాదని ఆధారాలివ్వాలి.

**ఉన్నతస్థాయి విచారణ జరిపించాలి :**

దీనిపై రైతుసంఘ ప్రముఖులు తుంబూరు.మహేశ్వరరెడ్డి స్పందించారు. ఈ అనుమానాలన్నింటిమీదా ఆయిల్‌ఫెడ్ తక్షణం థర్డ్‌పార్టీచేత ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సమాచార హక్కు చట్టం ద్వారా ఇప్పటికే తాము చాలా సమాచారం సేకరించినట్టు ఆయన వివరించారు.

**నేను బిజీగా ఉన్నా తర్వాత చేస్తా : జిఎం సుధాకర్‌రెడ్డి**

అసలు ఈ అనుమానాలకు సంబంధించి వాస్తవాలేమిటో తెలుసుకునేందుకు ప్రభాతవార్త ప్రయత్నించింది. తెలంగాణా ఆయిల్‌ఫెడ్ జనరల్ మేనేజర్ టి.సుధాకర్‌రెడ్డిని ప్రభాతవార్త ఫోన్‌లో పలుకరించగా, తాను వేరే మీటింగ్‌లో బిజీగా ఉన్నానని, వీలయినప్పుడు తానే తిరిగి కాల్‌చేస్తానని స్పందించారు.

# సింగరేణిలో మొదలైన ఆకర్ష్ మంత్ర

-ఎన్నికలు సమీపిస్తున్న వేళ వేగవంతమైన ప్రచారం-మీల్లీ అధికారం కోసం తెబొగకాసం..పగా వేయాలని ఐఎన్‌టీయూసీ

-ఈ సారి గెలుపు తమదే అంటున్న ఏఐటీయూసీ-కార్మికులను మచ్చిక చేసుకునే పనిలో కార్మిక సంఘాలు



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

సార్వత్రిక ఎన్నికలు ముగిసి పది రోజులు కాకముందే తెలంగాణలో సింగరేణి ఎన్నికల సందడి నెలకొంది..తెలంగాణలో అతి పెద్ద ప్రభుత్వరంగ సంస్థగా పేరొందిన తెలంగాణకే తలమానికంగా ఉన్న సింగరేణిలో గుర్తింపు సంఘంగా పాగా వేసేందుకు యుద్ధం ప్రారంభమైంది. రెండు దఫాలుగా గుర్తింపు సంఘంగా గెలుపొందిన తెబొగకాసం మూడోసారి తన స్థానాన్ని నిలబెట్టుకోవాలని సార్వత్రిక ఎన్నికల ఫలితాలు పునరావృతం కాకుండా ఉండాలని గట్టిగానే ప్రయత్నం చేస్తుంది. ఇప్పటికే ఆ సంఘం గౌరవ అధ్యక్షురాలు సంఘం అధినాయకులకు కల్వకుంట్ల కవిత దిశానిర్ధేశం చేసిన విషయం తెలిసిందే. మరో వైపు సార్వత్రిక ఎన్నికల్లో గెలుపొంది మంచి ఊపుమీదున్న కాంగ్రెస్ సైతం తన అనుబంధ సంఘమైన ఐఎన్‌టీయూసీని గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిపించుకోవాలని తీవ్ర ప్రయత్నాలను సైతం మొదలెట్టింది. అందులో బాగంగానే ఇప్పటికే తెబొగకాసంలోని ఆయా గనులకు సంబందించిన ముఖ్యనాయకులకు ఆకర్ష్ మంత్ర పేరుతో ఐఎన్‌టీయూసీలో చేర్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు తెలుస్తుంది. అందులో బాగంగానే ఆదివారం ఇల్లెందులోని పలువురు తెబొగకాసం నాయకులు ఎమ్మెల్యే కోరం కనకయ్య సమక్షంలో ఐఎన్‌టీయూసీ తీర్థం పుచ్చుకున్నారు. తెలంగాణ వ్యాప్తంగా సింగరేణి ప్రాంతాల్లోని 13నియోజకవర్గ ప్రాంతాల్లో విస్తరించి ఉన్న సింగరేణిలో ఇప్పటికే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ తిరుగులేని విజయాన్ని సాధించింది. ఎన్నికలు పూర్తై 10రోజులు సైతం కాకపోవడంతో కార్మికులను కాంగ్రెస్ అనుబంధ ఐఎన్‌టీయూసీ వైపు నుంచి దృష్టి మల్లకుండా ఆ సంఘం నాయకులు ఆ ప్రాంత ఎమ్మెల్యేలు గట్టిగానే చాపకింద నీరులా ప్రచారాలను సైతం కొనసాగిస్తున్నట్టు తెలుస్తోంది. మరో వైపు తెబొగకాసం సైతం అసెంబ్లీ ఎన్నికల్లో వైఫల్యాలను పట్టించుకోకుండా కార్మికులకు సంఘం ఆధ్వర్యంలో సాధించిన విజయాలను ప్రచారంలో ప్రధాన అస్త్రాలుగా ఉపయోగిస్తూ తమ సంఘ నాయకులను, కార్మికులను చేజారకుండా ప్రయత్నాలనుసైతం చేస్తున్నట్లు కార్మికుల్లో చర్చ జరుగుతుంది.

**ఏఐటీయూసీ విస్తృత ప్రచారం..గెలుపుపై ధీమా**

సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు ప్రారంభమైన నాటి నుంచి ఎక్కువసార్లు సిపిఐ అనుబంధ ఏఐటీయూసీకే కార్మికులు పట్టం కట్టారు. గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఒక్కసారి ఐఎన్‌టీయూసీ,రెండు సార్లు తెబొగకాసం విజయం సాధించినప్పటికీ ఈ దఫా మాత్రం కార్మికుల పక్షాన నిలబడి పోరాడే ఏఐటీయూసీకే కార్మికులు పట్టం కట్టనున్నారని ఆ సంఘం నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే గనులపై ఫిట్ సమావేశాలను ఏర్పాటు చేసి విస్తృత ప్రచారాలను నిర్వహిస్తున్నారు. సింగరేణిలో రాజకీయ పార్టీల జోక్యంతో సంస్థ మనుగడే ప్రశ్నార్థకంగా మారుతందనే నినాదాన్ని గట్టిగా కార్మికుల్లో తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వ అనుబంధ సంఘాలను గెలిపిస్తే సింగరేణిలో రాబోయే రోజుల్లో కార్మికుల సమస్యలపై ప్రశ్నించే గొంతుక కరువైతుందని హక్కులన్నీ కాలరాయబడుతాయని నాయకులు వారి ప్రసంగాలలో పేర్కొంటూ కార్మికులను చైతన్యం చేస్తున్నారు. ఏది ఏమైనా సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికల్లో పోటీలో ఉన్న కార్మిక సంఘాలు తమ దైన శైలిలో ఆకర్ష్ మంత్ర పేరుతో కార్మికులను ఆకట్టుకొనే పనిలో పద్దారనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఎన్నికలకు మరో 16రోజులే గడువు ఉండటంతో సింగరేణి ప్రాంతంలో ఎన్నికల వేడి వేడక్కనుందనే చెప్పొచ్చు.

## ఘనంగా అయ్యప్ప పడిపూజా కార్యక్రమం





తల్లాడ, డిసెంబర్ 10, ప్రభాతవార్త

మండల పరిధిలోని మల్లారం గ్రామంలో అయ్యప్ప పడిపూజ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. దాదాపు 50 మంది భక్తులు ఇరుముడి అనంతరం శబరిమలై వెళ్ళనున్నారు. కార్యక్రమానికి ముందు అయ్యప్పలు పూజా కార్యక్రమాల అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని గురుస్వామి, ఉప సర్పంచ్ ఎర్రి నరసింహారావు, అర్చకులు సతీష్ శర్మ, పూనాటి పిచ్చయ్య ప్రారంభించారు. ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడుతూ అయ్యప్ప నామ స్మరణతో మారుమ్రోగింది.

## లక్ష్మీనారాయణకు జక్కంపూడి నివాళి

తల్లాడ, డిసెంబర్ 10, ప్రభాతవార్త

తల్లాడకు చెందిన రంగ స్థల కళాకారుడు, వైరా జట్పిటిసి నంబూరి కనకదుర్గ భర్త గుజ్జు లక్ష్మీనారాయణ ఇటీవల మృతిచెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి ఆదివారం కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామ అప్పారావు, రామకృష్ణ తదితరులున్నారు.



# ముగ్గురు మంత్రులకు స్వాగతం పలికిన నాయకులు

తల్లాడ, డిసెంబర్ 10, ప్రభాతవార్త

జిల్లాకు చెందిన మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు తొలిసారిగా ఖమ్మం నుండి భద్రాచలం వెళుతుండగా తల్లాడలో నాయకులు స్వాగతం పలికారు. స్థానిక సరికొండ వీరంరాజు హోటల్ వద్ద నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి రమేష్, ఎన్. వెంకట్, దుండేటి కేశవరెడ్డి, షేక్ యాకుబ్‌పాషా, రావుల గోపిగౌడ్, కోసూరి వెంకటేశ్వర్లు, రాగం రమణ, హరీష్‌రెడ్డి తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## నేరాలు-దారుణాలు

### భూ తగాదాలతో అన్నదమ్ముల మధ్య ఘర్షణ



తిరుమలాయపాలెం, డిసెంబర్ 10, ప్రభాతవార్త :

భూమి పంపకాల విషయంలో నెలకొన్న సుమారు 3ఎకరాల భూమి వివాదం అన్నదమ్ముల మధ్య చిచ్చు పెట్టింది. క్షణికావేశంలో కర్రలతో, రాళ్ళతో దాడులు చేసుకునే స్దితికి దారితీసింది. భూ వివాదంలో నన్నదమ్ముల మధ్య ఘర్షణ తలెత్తగా కర్రలతో రాళ్ళతో పరస్పరం కొట్టుకొని తీవ్ర గాయాల పాలైన సంఘటన మండలం కాకరవాయి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. 3ఎకరాల భూమి కోసం గత కొంత కాలంగా కొలిశెట్టి బిక్షం, కొలిశెట్టి వెంకటేశ్వర్లు అనే అన్నదమ్ముల మధ్య భూ తగాదాలు జరుగుతున్నాయి. ఇద్దరు అన్నదమ్ములు భూమిని పంచుకున్నప్పటికి ధరణి రికార్డులలో 3ఎకరాల భూమి కొలిశెట్టి వెంకటేశ్వర్లు పేరు ఎక్కువగా నమోదు కావడం భూమి కూడా వెంకటేశ్వర్లు భాగానికి ఎక్కువగా ఉండటం బిక్షం పేరుమీద ధరణిలో భూమి తక్కువ నమోదు కావడం, కావాలనే కొలిశెట్టి వెంకటేశ్వర్లు తప్పుడు సాధాబైనామాతో అక్రమంగా భూమి ఎక్కించుకోవటం జరిగింది. భూమి తక్కువగా ఉండటంతో దరణిలో భూమి సరి చేసుకుని సమభాగాలుగా పంచుకుందామని పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీ పెట్టినప్పటికి, మండల తహాశీల్దార్ కూడా భూమిని సరి చేసుకోవాలని చెప్పినప్పటికి కొలిశెట్టి వెంకటేశ్వర్లు ససేమిరా ఒప్పుకోకపోవడంతో 2సంవత్సరాల నుంచి అలాగే ఉండడం జరుగుతుంది. శనివారం అన్న కొలిశెట్టి బిక్షం పంచాయితీ తీర్మానం కాలేదు. భూమి కొలవకముందే ఎందుకు దున్నిస్తున్నావని గొడవపడ్డారు. ఈ క్రమంలో ఇద్దరు అన్నదమ్ముల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. కొలిశెట్టి వెంకటేశ్వర్లు అతని భార్య పద్మ పథకం ప్రకారమే వారితో తెచ్చుకున్న కర్రలతో, రాళ్ళతో ఒంటరిగా ఉన్న బిక్షం పై దాడి చేసి పోలీస్ స్టేషన్‌కి ముందుగా చేరుకొని ఫిర్యాదు చేసి ఖమ్మం పారిపోవడం జరిగింది. ఈ ఘర్షణలో బిక్షంకీ తీవ్రగాయాలయ్యాయి. గాయాలతో పోలీస్ స్టేషన్‌కి వెళ్ళి పిర్యాదు చేయటం జరిగింది.

### చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కారేపలి, డిసెంబర్ 10, ప్రభాతవార్త :

సింగరేణి మండలం మాణిక్యారం గ్రామానికి చెందిన తమ్మిశెట్టి భిక్షం (55) పురుగుమందు త్రాగడంతో అనారోగ్యం పాలై చికిత్స పొందుతూ శనివారం రాత్రి సాయంకాలం మృతి చెందాడు. దీనికి సంబంధించి బిక్షం కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు కారేపల్లి ఎస్సై పి రామారావు తెలిపారు. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.... సింగరేని మండలం మానిక్యారం గ్రామ పంచాయితీ వడ్డెర గుంపుకు చెందిన తమ్మిశెట్టి బిక్షం నవంబర్ 14న మధ్యాహ్నం సుమారు 3గంటల సమయంలో పురుగుల మందు తాగి సృహ కోల్పోయాడు. అది గమనించిన తమ్మిశెట్టి రాములు సమాచారం ఇవ్వడంతో కుటుంబ సభ్యులు వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్ళగా ఆరోగ్యం కుదట పడగా ఇంటికి తీసుకొచ్చామన్నారు. అయితే మరల అనారోగ్యం పాలు కావడంతో ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్ళగా ఈ నెల 9న మృతి చెందినట్లు కుమారుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

### తుమ్మలను కలిసిన అనుమోలు బుద్దిసాగర్

తల్లాడ, డిసెంబర్ 10, ప్రభాతవార్త



వ్యవసాయంశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావును నీటి సంఘం మాజీ అధ్యక్షుడు అనుసాగర్, న్యాయవాది తొండపు వెంకటేశ్వరరావు సన్మానించారు. బుద్దిసాగర్ మాట్లాడుతూ వ్యవసాయపరంగా ఇరిగేషన్‌కు పూర్తి స్థాయిలో గత ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో కాల్వల పరిస్థితి దయనీయంగా ఉందని, తల్లాడ మండలంలో 80 శాతం మంది వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారని రైతులను ఆదుకోవాలని మంత్రిని కోరారు.




# ఉచిత బస్సు ప్రయాణం మహాలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి





## ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

**భద్రాచలం ప్రభాతవార్త:**
ఆదివారం భద్రాచలం బస్టాండ్ నందు మహిళలకు ఎలాంటి చార్జీలు లేకుండా ఉచిత బస్సు ప్రయాణం మహాలక్ష్మి పథకాన్ని భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జైన్ జెండా ఊపి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ.. బస్సులోని మహిళలకు ఎలాంటి చార్జీలు లేకుండా జీరో రుసుముతో అందజేసిన మహాలక్ష్మి టికెట్ అధికారులు భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావుకి అందజేశారు. ఈ పథకం శనివారం నుంచే విద్యార్థులు, మహిళలు, మహిళా ఉద్యోగులు, ట్రాన్స్ జెండర్లు పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ సర్వీసులలో ఉచితంగా ప్రయాణిచడానికి అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన చెప్పారు. ఉచిత ప్రయాణాలకు ఆధార్ కార్డును ప్రయాణంలో ఆర్టీసీ సిబ్బందికి చూపించాలని ఆయన అన్నారు. ఉచిత రవాణా సౌకర్యం ప్రకటించడం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్, భద్రాచలం ఆర్డిఓ మంగీలాల్, భద్రాచలం డిపో మేనేజర్, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# కేసిఆర్ త్వరగా కోలుకోవాలని పూజలు



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు త్వరగా కోలుకోవాలని దుమ్ముగూడెం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆదివారం పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి ఆదేశాల మేరకు రేగుబల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగక్షేత్రం చిన్న అరుణాచల క్షేత్రంలో ఆ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆరోగ్యం కుదుట పాడాలని త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని, చిన్న అరుణాచలంలో కేసిఆర్ గోత్ర నామాలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పీఏసీఎస్ డైరెక్టర్ కాల్వ పూర్ణయ్య, సోషల్ మీడియా అధ్యక్షుడు దామెర్ల శ్రీనివాసరావు, డబ్ల్యూ.ఎల్.రేగుబల్లి ఉపసర్పంచ్ జెట్టి రామకృష్ణ, సుంకరి రామకృష్ణ, రాయపూడి శ్రావణ్, అనిల్, జక్క కృష్ణంరాజు, బుయ్యని వంశీ, పిట్టా పూర్ణయ్య, సకినాల శరత్ తదితరులు పాల్గొన్నారు.

# 108వ వారంకు చేరిన మీ కోసం మేమున్నాం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**చర్ల ప్రభాతవార్త:**
మీకోసం మేమున్నాం టీం నిర్వహిస్తున్న వారాంతపు ప్రతి ఆదివారం అన్నదానం-108వ వారం కార్యక్రమంలో భాగంగా సాగిరాజు సూర్యావతి 6వ వర్ధంతి సందర్భంగా భర్త ఎల్ఐ రాజు, కుటుంబ సభ్యుల వితరణతో ఆదివారం మధ్యాహ్నం 12:30కు చర్ల గాంధీ బొమ్మ సెంటర్ వద్ద సుమారు 200 మందికి ఉచిత భోజనాలు పెట్టడం జరిగింది. పేదవారికి ఈ విధంగా అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని, మిత్రులందరూ ముందుకొచ్చి తమ వంతు సహకరించాలని చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ కోరారు. ఈ కార్యక్రమంలో గొట్టిపాటి శ్రీనివాసరావు, దొడ్డి రమణారావు, కొమరవరపు రవి, ఎంవీఎస్ఎన్ చారి, దొడ్డ ప్రభుదాస్, ఉమ్మలేటి మల్లికార్జునరావు, గొమ్ముగూడెం చారి, కొమారి శ్రీను, భద్రం తదితరులు పాల్గొన్నారు.



# బ్రాహ్మణ కార్తీక మాస వన సమారాధన




**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**
పవిత్రమైన కార్తీక మాసం చివరి ఆదివారం సందర్భంగా ఆదివారం సాకేతపురి గ్రామ పరిసర ప్రాంతంలో నివసిస్తున్న బ్రాహ్మణ బంధువుల అందరి కోసం ఆధ్యాత్మిక కేంద్రమైనటువంటి రావిగూడెం శివాలయం పవిత్ర గోదావరి నది తీరం వద్ద సాకేతపురి బ్రాహ్మణ సంఘం, గాయత్రీ బ్రాహ్మణ సంఘం వారి సౌజన్యంలో 20 బ్రాహ్మణ కుటుంబాలతో పప్రథమముగా ఈ సంవత్సరం వన సమారాధన ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా పవిత్రమైనటువంటి ఉసరి చెట్టు ప్రాంగణమును శుభ్రం చేసి, అచట పూజలు నిర్వహించి, సామూహికంగా బ్రాహ్మణ బంధువులందరూ వన భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు వెల్ది మోహన్ శర్మ, సాయి కిరణ్ శర్మ, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మహానంది జాతీయ అవార్డు అందుకున్న పూసం రవి కుమారి

**భద్రాచలం, ప్రభాతవార్త:**
భద్రాచల పట్టణానికి చెందిన మానవ హక్కుల సంఘం జిల్లా సెక్రెటరీ అయినటువంటి పూసం రవి కుమారి శనివారం రాత్రి హైదరాబాదులో మల్కాజిగిరిలోని సాయి లింగ బ్లాంకెట్ హాల్ ఈస్ట్ ఆనంద్ బాగ్‌లో నిర్వహించిన మహానంది పురస్కార మహోత్సవ కార్యక్రమంలో భద్రాచలంకి చెందిన పూసం రవి కుమారికి సామాజిక సేవా రంగంలోను, కళా రంగంలోనూ, విద్యారంగంలోనూ, విశిష్ట సేవలు అందించినందుకు గాను హైదరాబాద్‌కు చెందిన ఏఎన్ఎస్ 24 టెలివిజన్ ఎండి మానుకొండ నాగరాజు, ముఖ్య అతిథి డాక్టర్ చింతపట్ల వెంకటాచారి, టీవీ సీఈఓ అశోక్ కుమార్, రవీంద్ర ఆచార్యులు, వనపర్తి పద్మావతి వారి ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి సర్టిఫికెట్, మహానందితో సత్కరించారు. ఈ సందర్భంగా పూసం రవి కుమారి మాట్లాడుతూ.. ఈ అవార్డు రావడం వల్ల నాకు ముందు ముందు మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి మరెన్నో అవార్డులు, రివార్డులు అందుకోవాలని అశిస్తున్నానని అన్నారు.



# ఎమ్మెల్యే డా.తెల్లంను మర్యాదపూర్వకంగా కలిసిన ఏటీఏ నాయకులు



**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త:**
భద్రాచలం ఇండస్ట్రియల్ కాలనీ నందు ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ నూతన శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావుకి హృదయ పూర్వక హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఏటిఏ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి జయ బాబు, ఏఎస్పి రాష్ట్ర ఉపాధ్యక్షులు సోయం కామరాజు అనంతరం భారత రాజ్యాంగం ప్రకారం ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న చట్టాలు, హక్కులను పరిరక్షిస్తూ విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాలలో ఆదివాసులకి అవకాశం కల్పించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి నూప సీతయ్య, సోయం హనుమంతరావు, కొమరం నాగయ్య, సున్నం సమ్మయ్య, కల్లూరి బొర్రయ్య, కలం సత్యనారాయణ, రేసు వెంకటేశ్వర్లు, టి.నరేందర్, సోయం కృష్ణ, మట్ట వెంకటేశ్వరరావు, మర్మం రవలక్ష్మీ దేవి, కాక కృష్ణ వేణి, సోడి శ్రీదేవి, కారం గాంధీ, మిడియం సారయ్య, సోడి రాంబాబు, పాయం గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీవైష్ణవ కార్తీక మాస వనసమారాధన

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**
ఖమ్మం జిల్లా శ్రీ వైష్ణవవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం ఎన్ఎస్‌పి క్యాంపు రామాలయం ప్రాంగణంలో కార్తీకమాస వన సమారాధన ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఉదయం 9 గంటల నుండే జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన శ్రీవైష్ణవులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డాక్టర్ కోదండరామాచార్యులు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. మన సంస్కృతి సంప్రదాయాలపై భావితరాలకు అవగాహన పెంచచేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు.

ప్రముఖ ప్రవచకులు చక్రవర్తుల చూడామణి మాట్లాడుతూ.. వనాలు జన సందడితో నిండటం సంతోషకరమని అన్నారు. యువత అనవసర వత్తిళ్లకు గురకావడం బాధాకరమన్నారు. మన పండుగలు, సంప్రదాయాలను అనుసరిస్తే ఎటువంటి పరిస్థితులైన ఎదుర్కునే శక్తి సామర్థ్యాలు లభిస్తాయన్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రామలు, ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు.

వేలాదిగా పాల్గొన్న ఈ కార్యక్రమం అనందాతి హర్ష ధ్వనులతో ఆద్యంతం అహ్లాదకరంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వేదాంతం రాఘవాచార్యులు, ప్రధాన కార్యదర్శి ప్రసాదాచార్యులు, గౌరవ అధ్యక్షులు మురళి కృష్ణమాచార్యులు, ప్రధాన సలహాదారులు కళ్లకుంట కోదండరామాచార్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులందరికి ఉచిత బస్‌పాస్ అందించాలి - పివైఎల్

*గరిడేపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త*

విద్యార్థులందరికి ప్రభుత్వం ఉచిత బస్‌పాస్‌లు ఇవ్వాలని ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) జిల్లా ప్రధాన కార్యదర్శి డి.రవి కోరారు. ఎలాంటి లింగభేదం లేకుండా విద్యార్థులందరికి ఉచిత బస్‌పాస్ అందించాలంటు ఆదివారం వెలిదండలో పివైఎల్,పిడిఎస్‌యు ఆధ్వర్యంలో బైక్ ర్యాలి నిర్వహించారు. ముందుగా మాజి సర్పంచు మాశెట్టి అంజయ్య ర్యాలిని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతు బిఆర్ఎస్ ప్రభుత్వం ఆహంకారం, నియంతృత్వం తారాస్థాయికి చేరడం, విద్యార్థి, నిరుద్యోగుల,ప్రజాసమస్యలను విస్మరించడంతో రాష్ట్రంలో అధికారం కోల్పోయిందన్నారు. నిరుద్యోగులను, విద్యార్థులను విస్మరిస్తే ఎవరికైనా ఇదే గతి పడుతుందన్నారు.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి స్వాగతం పలికారు. ఎన్నికల ముందు నిరుద్యోగులకు, విద్యార్థులకు ఇచ్చిన హామీలన్నింటిని చిత్తశుద్ధితో అమలుచేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు. బిఆర్ఎస్ పాలనలో విద్యార్థులకు బస్‌పాస్ చార్జీలు విపరీతంగా పెంచడంతో తగ్గించాలని వివిధ సందర్భంలో ఉద్యమాలు నిర్వహించిన విషయాన్ని



గుర్తుచేశారు.నూతన ప్రభుత్వంలో లింగభేదం లేకుండ విద్యార్థులందరికి ఉచిత బస్‌పాస్ అందించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న అన్ని ఖాళి పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. కార్య క్రమంలో పివైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి కామళ్ల సుందరయ్య,జిల్లా నాయకులు కారింగుల నాగరాజు, పిడిఎస్‌యు జిల్లా నాయకులు కామళ్ల బాలు, ఉదయ్,నరేష్, యశ్వంత్, చరణ్, అచ్చుత్, నరసింహారావు, శ్రీను, సురేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీని గెలిపిస్తేనే సింగరేణికి మనుగడ

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీని గెలిపిస్తేనే సింగరేణి మనుగడ ప్రశ్నార్థకంగా మారకుండా ఉంటుందని ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె.సారయ్య, ఏరియా బ్రాంచి కార్యదర్శి నజీర్ అహ్మద్ అన్నారు. ఆదివారం ఏరియాలోని జేకే ఉపరితలగనిలో ఏర్పాటు చేసిన ఫిట్ సమావేశంలో కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రభుత్వంలో ఉండే అనుబంధ కార్మిక సంఘాలను గుర్తింపు సంఘంగా గెలిపిస్తే కార్మికులకు, సంస్థకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. కార్మికుల సమస్యలపై ప్రభుత్వ అనుబంధ కార్మిక సంఘాలు నోరుమెదపలేవనేది తెబొగకాసంతో తేటతెల్లమైన విషయాన్ని కార్మికులు గమనించాలని అన్నారు. గుర్తింపు సంఘంగా ఉన్నా లేకున్నా కార్మికుల సంక్షేమం, సమస్యలపై నిరంతరం పోరాడేది ఏఐటీయూసీనేనని అన్నారు. ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా ఉన్న సమయంలో కార్మికులకు అనేక హక్కులను తీసుకురావడంతో పాటు సంస్థ పురోభివృద్ధికి




కార్మికులను సమాయత్తం చేస్తూ సంస్థను లాభాల బాటలో నడిపించామన్నారు. నేడు సింగరేణి సంస్థ ప్రభుత్వానికి ఏటిఎంలా మారిందని ఫలితంగా లాభాలను సైతం పక్కదారి పట్టిస్తూ సంస్థ కోసం కష్టించే చీకటి కార్మికుల జీవితాల్లో చికట్లు అలుముకునేలా మారిందని అందుకు ప్రభుత్వ అనుబంద సంఘాలు గుర్తింపు సంఘాలుగా ఉండటమేనని అన్నారు. ప్రభుత్వ అనుబంధ సంఘాలు అధికారంలో ఉంటే పైరవీలకు తప్ప దేనికీ ఉపయోగపడదని అన్నారు. సింగరేణిలో గుర్తింపు సంఘంగా ప్రభుత్వ అనుబంద సంఘాన్ని గెలపిస్తే సంస్థలో రాజకీయ జోక్యం పెరుగుతుందన్నారు. ఇప్పటికే సింగరేణి నిధులను సింగరేణికి సంబందంలేని ప్రాంతాలకు తరలించి ప్రభుత్వం సింగరేణి ప్రాంతాలను విస్మరించిందని ఆరోపించారు. ఈ సారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సైతం అనుబంద సంస్థ ఐఎన్‌టీయూసీని గెలిపించుకుని సింగరేణిని కనుసన్నల్లో పెట్టుకునేందుకు కుట్రలు చేస్తుందని కార్మికులు పోసపోయి నష్టపోవద్దని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు జి.నాగేశ్వర్‌రావు, దాసరి రాజారామ్, సుందర్, గాలిబ్‌సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉజ్వల భవిష్యత్తుకై ఐఎన్‌టీయూసీని గెలిపిద్దాం

*ఇల్లెందు రూరల్, ప్రభాతవార్త:*

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీని గెలిపించి సింగరేణి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాట వేద్దామని పురపాలక ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు లింగాల జగన్నాథం అన్నారు. ఆదివారం ఏరియాలోని జేకే ఉపరితలగనిలో ఏర్పాటైన ఫిట్ సమావేశం సందర్భంగా పలువురు తెబొగకాసం నాయకులు ఐఎన్‌టీయూసీలో చేరగా వారికి సంఘం కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ తెలంగాణకే తలమానికమని అటు వంటి సంస్థ ఉజ్వల భవిష్యత్తుకై కార్మికులందరూ ఐఎన్‌టీయూసీనీ ఈ దఫా ఎన్నికల్లో గెలిపించాలని



అన్నారు. ఐఎన్‌టీయూసీ మాత్రమే కార్మికుల పక్షాన నిలబడుతుందని మోసపూరిత మాటలు చెప్పే కార్మిక సంఘాలను నమ్మి సంస్థను నాశనం చేసుకోవద్దని అన్నారు. ఐఎన్‌టీయూసీలో చేరిన కుమార్‌సింగ్, డిల్లీ శ్రీనివాస్, జె.శ్రీనివాస్, రమేశ్‌సింగ్, కె.సుజన్, ఆనంద్, ప్రేమ్‌కుమార్, చంద్రశేఖర్, రాజలింగంతో పాటు ఐఎన్‌టీయూసీ నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# బుధవనం శిల్పాలు ఆకట్టుకున్నాయి

## అమెరికా బౌద్ద పరిశోధకులు భాస్కర్, శ్రీనగేష్

## బుద్దవనం ప్రత్యేకతలను వివరించిన శివనాగిరెడ్డి

*నాగార్జునసాగర్, డిసెంబర్ 10, ప్రభాతవార్త:*

బుద్ధవనంలో శిల్పాలు తమను ఎంతగానో ఆకట్టుకున్నాయని అమెరికా దేశంలో ఉంటున్న బౌద్ద పరిశోధకులు భాస్కర్, తలాటం శ్రీనగేష్‌లు చెప్పారు. పత్రికలు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా బుద్దవనం గురించి తెలుసుకున్న వీరిరువురు ఆదివారం నాడు బుద్దవనాన్ని సందర్శించారు. బుద్దవనం బుద్దిస్ట్ ఎక్స్‌పర్ట్ కన్సల్టెంట్ డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి బుద్దవనం బౌద్ద వారసత్వ థీమ్ పార్కులోని బుద్ద చరిత్రవనం, జాతకవనం, స్థూపంవనం, శ్రీలంక బుద్దుని శిల్పం, మహాస్తూపంలోని ఆచార్య నాగార్జున శిల్పం, బుద్దుని ధాతుపెటికలను, మహాస్థూపం చుట్టూ అలంకరించిన బౌద్ద శిల్పాల గురించి వారికి వివరించారు. నాగార్జునకొండ పర్యాటకులకు,



బుద్దవనం ప్రత్యేక ఆకర్షణ అని దేశా, విదేశా బౌద్ద పర్యాటకులను అధిక సంఖ్యలో రప్పించే పర్యాటక స్థావరమని, మహాయాన బౌద్ద పరిశోధకుడు భాస్కర్, జెన్ బౌద్ద పరిశోధకులు శ్రీనగేష్ చెప్పారు. దేశంలోనే విలక్షణంగా తీర్చిదిద్దిన బుద్దవనం రాగల రోజుల్లో అంతర్జాతీయ బౌద్ద పర్యాటక కేంద్రం అవుతుందని వారన్నారు. బుద్దవనంలో మహాస్థూపం కప్పుపై ఆకాశాన్ని సృష్టించిన ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్యను వారు అభినందించారని ఆయన చెప్పారు.

# సీఏం రేవంత్‌ను కలిసి జైవీర్, నియోజకవర్గ నాయకులు

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 10:*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులు అదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలను తెలియజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రాహుల్‌రెడ్డి, మేరెడ్డి కేశవరెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు మేరెడ్డి కృష్ణవివేక్‌రెడ్డి, మేరెడ్డి అర్జున్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొండల్‌ను పరామర్శించిన బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 10:*



అనుముల మండలం పంగవానికుంట గ్రామానికి చెందిన సురభి జానయ్య అల్లుడు నిడమనూరు గ్రామానికి చెందిన నేలపట్ల కొండలు ఇటీవల బైక్‌పై వెళ్తుతూ కొత్తపల్లి సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురై నిమ్స్ అస్పత్రిలో చిక్సిత్స పొందుతున్నాడని వంగాల భాస్కర్‌రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అదివారం పరామర్శించారు. ఈసందర్భంగా అరోగ్య విషయాలను అడిగి తెలుసుకొని కుటుంబ సభ్యులకు అర్ధిక సహాయాన్ని అందజేశారు. అయన వెంట తిరుమలగిరి సాగర్ మండల వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, మాజీ కోఅపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి, తేరా అఖిల్‌రెడ్డి, పోగుల నాగార్జునరెడ్డి, సురభి సతీష్, అబ్దుల్ కరీం, తదితరులు పాల్గొన్నారు.

# రాచకొండలో లక్ష్మీనర్సింహాస్వామి కల్యాణ మహోత్సవం

*సంస్థాన్‌నారాయణపురం డిసెంబర్, 10 ప్రభాతవార్త*



రాచకొండలోని శ్రీ లక్ష్మీనరసి ంహాస్వామి నాలుగో వార్షికోత్సవాల సందర్భంగా ఆదివారం స్వామి వారి కల్యాణోత్సవాలను కన్నుల పండుగగా నిర్వహించారు. స్వామి వారికి అభిషేఉక అలంకరణ తదితర ధారి ్మక కార్యక్రమాలను కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం అర్చకుల సమక్షంలో కల్యాణ కడు కమనీయంగా నిర్వహించారు. అనంతరం కొయ్యలగూడెం భక్త భృందంచే భజన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం పద్మశ్రీ గజం గోవర్ధన్ దంపతులు అన్నదానం నిర్వహించారు. వేడుకల్లో ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, రాజప్ప సమితి సభ్యులు కృష్ణకుమార్, సూరపల్లి వెంకటేశం, కడారి అంజిరెడ్డి, నిమ్మల నాగేష్, వైద్యుల శ్రీదేవి, రాసాల శ్రీకాంత్, రమాదేవి, సలాం, విడమ్, సాయి, కిషోర్, మోఖ్యా నాయక్, జరుకుల భాస్కర్, లక్ష్మణ్, సాదు వెంకన్న, సురక్షితం, లక్ష్మణ్ తదితరులున్నారు.




## ఉమ్మడి జిల్లాల స్థాయి వాలీబాల్ జట్ల ఎంపికలు





**కొత్తగూడెం స్పోర్ట్స్, డిసెంబర్ 10 – ప్రభాతవార్త:**
ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి అండర్ 14 వాలీబాల్ బాలబాలికలకు ఎంపికలును ఆదివారం స్థానిక ప్రకాశం స్టేడియంలో నిర్వహించారు. ఈ ఎంపికలో సెలెక్ట్ అయిన క్రీడాకారులు 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు మహబూబ్‌నగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ సెక్రటరీ బోళ్ల వెంకటేశ్వర్లు, సహాయకులుగా వీరు నాయక్, కాంతారావు, బుగ్గా వెంకటేశ్వర్లు, సుబ్రహ్మణ్యం, భద్రం మదన్‌మోహన్, నాగేశ్వరరావు, బాలరాజు, కవిత, సీతాదేవి, సుజాత, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆధునీకరణ పనులను పరిశీలించిన రజాక్



**కొత్తగూడెం, డిసెంబర్ 10 – ప్రభాతవార్త:**
సింగరేణి కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్‌ను ఆధునీకరణ పనులను టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పరిశీలించారు. గతంలో జీఎంతో చర్చలు జరిపి గ్రౌండ్ ఆధునీకరణ కోసం టీబీజీకేఎస్ యూనియన్ అన్ని విధాలా సహాయ సహకారాలు అందించడం ద్వారా ఆధునీకరణ పనులు ప్రారంభించడం జరిగింది. అందులో భాగంగా మెయిన్ ఎంట్రెన్స్ గేట్ త్వరగా ఏర్పాటు చేయాలని, లైటింగ్ టవర్స్ తదితర పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హనోక్ రాజ్, గోపాల్, దిల్దార్ ఖాన్, లక్ష్మణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇవ్వాలి

**కొత్తగూడెం, డిసెంబర్ 10 – ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వానికి సీఐటీయూ జిల్లా కమిటీ అభినందనలు తెలిపింది. నియంతృత్వ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడంలో రాష్ట్రంలోని కార్మికులు, స్కీం వర్కర్లు, ఉద్యోగులు కీలకమైన పాత్ర పోషించారని, నూతనంగా ఎన్నికైన సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన మంత్రివర్గం రాష్ట్రంలో కార్మికులు, సీనకం వర్కర్లు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారం కోసం తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు విజ్ఞప్తి చేశారు. అసంఘటిత కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు, స్కీం వర్కర్ల వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, పంచాయతీ కార్మికుల మల్టీ పర్పస్ విధానం రద్దు, సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పర్మినెంట్, వేతనాల పెంపు సహా అనేక రంగాల కార్మికులకు నెలల తరబడి వేతనాలు బకాయి ఉన్నాయని అన్నారు. వెంటనే తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మాచారి, ఏజే రమేష్, నభీ, సత్య రేణుక, నరినసంహారావు, పాయం రాధాకుమారి, నిమ్మల మధు, సుల్తానా, రేష్మా, కృష్ణా, పెద్దా సుశీల, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ పర్యటనకు వచ్చిన మంత్రులకు కొత్వాల ఘన స్వాగతం



**కొత్తగూడెం, డిసెంబర్ 10 – ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ, మిత్రపక్షాల విజయోత్సవాల్లో భాగంగా పాల్వంచ పర్యటనకు వచ్చిన రాష్ట్ర మంత్రులు మల్లు భట్టివిక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులను ఉమ్మడి ఖమ్మం జిల్లాల ఎమ్మెల్యేలను డీసీఎంఎస్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘన స్వాగతంపలికారు. ఆదివారం పాల్వంచసుగుణ గార్డెన్స్‌లో నిర్వహించిన విజయోత్సవ సభకు వచ్చిన మంత్రులకు, ఎమ్మెల్యేలకు కొత్వాలతో పాటు మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, బదినద కిషోర్, పిట్టల రామారావు, కందుకూరి రాము, బట్టు మురళి, ఉపేందర్ నాయక్, పాబోలు నాగేశ్వరరావు, యర్రంశెట్టి మధు, దారా చిరంజీవి, పులి సత్యనారాయణ, మధు, నాగిరెడ్డి, శ్రీను, ఆవుల మధు, చెన్నూరి రాములు పాల్గొన్నారు.

## ఘనంగా బ్రాహ్మణ వన సమారాధన

**కొత్తగూడెం, డిసెంబర్ 10 – ప్రభాతవార్త:**
రైటర్‌బస్తీలోని గణేష్ టెంపుల్‌లో జరిగిన బ్రాహ్మణ వన సమారాధనలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును ఘనంగా సన్మానించారు. బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో పూలమాలలు వేసి శాలువ కప్పి అభినందించారు. ఈ సందర్భంగా ఇంటర్‌లో మంచి మార్కులతో ఉత్తీర్ణులైన వారిని, మ్యూజికల్ చైర్‌లో పార్టిసిపేట్ చేసిన పిల్లలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జీఎం సుబ్బారావు, జీఎం జానకీరాం, ఎస్‌యూబీ శర్మ, రమణ మూర్తి, రాంప్రసాద్, ఉమామహేశ్వరరావులు పాల్గొన్నారు.



## కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇవ్వాలి




**కొత్తగూడెం, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వానికి సీఐటీయూ జిల్లా కమిటీ అభినందనలు తెలిపింది. నియంతృత్వ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడంలో రాష్ట్రంలోని కార్మికులు, స్కీం వర్కర్లు, ఉద్యోగులు కీలకమైన పాత్ర పోషించారని, నూతనంగా ఎన్నికైన సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన మంత్రివర్గం రాష్ట్రంలో కార్మికులు, సీనకం వర్కర్లు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారం కోసం తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు విజ్ఞప్తి చేశారు. అసంఘటిత కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు, స్కీం వర్కర్ల వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, పంచాయతీ కార్మికుల మల్టీ పర్పస్ విధానం రద్దు, సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పర్మినెంట్, వేతనాల పెంపు సహా అనేక రంగాల కార్మికులకు నెలల తరబడి వేతనాలు బకాయి ఉన్నాయని అన్నారు. వెంటనే తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మాచారి, ఏజే రమేష్, నభీ, సత్య రేణుక, నరినసంహారావు, పాయం రాధాకుమారి, నిమ్మల మధు, సుల్తానా, రేష్మా, కృష్ణా, పెద్దా సుశీల, కృష్ణవేణి పాల్గొన్నారు.

## వనంలో సందడి చేసిన ఆర్యవైశ్యులు

### ఆటపాటలతో ఉల్లాసంగా

**జూలూరుపాడు, డిసెంబర్ 10 – ప్రభాతవార్త:**
మండల ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం వన సమారాధన వనభోజనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆర్యవైశ్య కుటుంబాలు వనంలో సందడి చేశారు. మండలంలోని కాకర్ల సంతాన వేణుగోపాలస్వామి ఆలయ సమీపంలోని మామిడి తోటకు చేరుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. ముందుగా రమా సమేత సత్యనారాయణ స్వామి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరించారు. శవునికి అభిషేకాలు, గోపూజ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. మండలంలోని ఆర్యవైశ్య కుటుంబ సభ్యులంతా సహపంక్తి భోజనాలను చేశారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యుడు, పెండ్యాల విజయభాస్కర్, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ ఉపాధ్యక్షుడు వందనపు సత్యనారాయణలు రాష్ట్ర యువజన సంఘం ఉపాధ్యక్షుడు మహంకాళి గోపాలకృష్ణలు మాట్లాడుతూ... ఆర్యవైశ్య సోదరులంతా ఐకమత్యంగా ఉండాలని అన్నారు. నూతనంగా ఎన్నికైన మండల మహాసభ ఆధ్వర్యంలో వన సమారాధన కార్యక్రమాన్ని వారం రోజుల్లో నిర్వహించడం అభినందనీయమని అనర్నారు. పలు పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కమిటీ సభ్యులను శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఉడత వెంకటేశ్వర్లు, తొండెపు నాగమణి, పెండ్యాల రామ నరసింహారావు, చారుగుండ్ల జగన్నాథం, వెంకటేశ్వర్లు, తొండపు పార్థసారధి, వేణుగోపాలరావులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను ఘన సన్మానం

**చుంచుపల్లి, డిసెంబర్ 10 – ప్రభాతవార్త:**
నూతనంగా ఎన్నికైన కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును మండలంలోని ఎన్‌కేనగర్ బదావత్ తండా పంచాయతీలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆదివారం రాత్రి జరిగిన కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు అందరూ కలిసి ఎమ్మెల్యేకు పూలమాలలు వేసి శాలువ కప్పి స్వీట్లు తినిపించారు. భారీ మెజార్టీతో గెలుపొందినందుకు అభినంద నలు తెలిపారు. కూనంనేనితోనే నియోజకవర్గం పూర్తిగా అభివృద్ధి చెందుతుందని భావించిన ప్రజలు తమ ఓట్ల ద్వారా తీర్పు చెప్పారని అన్నారు. సర్పంచ్ బదావత్ సుగుణ, మాజీ ఎంపీటీసీ బదావత్ వెంకన్న, సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు.



## ఘనంగా సాయి ఎక్సలెంట్ స్కూల్ వార్షికోత్సవం

**జూలూరుపాడు, డిసెంబర్ 10 – ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన జూలూరుపాడులోని సాయి ఎక్సలెంట్ స్కూల్ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఘనంగా పాఠశాల వార్షికోత్సవాన్ని నిర్వహించారు. కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా ఏర్పాటు చేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అందరితో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో అతిథులు శేఖర్ శర్మ, పూర్ణచందర్‌రావు, ప్రిన్సిపాల్ శారదాదేవి, హుస్సేన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం

## ఇంటికే పరిమితమైన ఆటో మ్యాజిక్ వాహనాలు

## ప్రవేట్ వాహనాల డ్రైవర్లను ప్రభుత్వమే ఆదుకోవాలి



**ఆళ్ళపల్లి, ప్రభాతవార్త:**

కోలువు దీరిన ఇందిరమ్మ రాజ్యంలో నూతనంగా ఎర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన ఆరు గ్యారెంటీలలో మహలక్ష్మీ పథకంలో బాగంగా మహిళలకు ఉచిత ప్రయాణ ఆర్టీసి బస్సు సౌకర్యం 9 వ తారీకున అమలు చేయడంతో ప్యాసింజర్ ఆటో మ్యాజిక్ వాహన దారుల పరిష్తితి దారుణంగా మారింది మండలకేంద్రంలో సమారు18 ప్యాసింజర్ వాహనాలు ఉండగా ప్రయాణికులు ప్యాసింజర్ వాహనాలవైపు చూసె పరిష్తితి లేక వాహనాలు ఇంటికే పరిమితమైనాయి. ప్యాసింజర్ వాహదారులు ప్రయానికులు ఆటో మ్యాజిక్ వాహనాలు ఎక్కకపోడంతో వాహనాలు ఇంటికే పరిమితమైయాయని డ్రైవర్లు యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇన్నాళ్లుగా ప్యాసింజర్ వాహనాలపై కుటుంబ పోషణ వెళ్ల దీసుకునెవాళ్లం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం వలన ప్యాసింజర్ వానదారులుకు రెక్కఆడితేనే డొక్కఆడే పరిష్తితి ఈ వృత్తి పైనా కుటుంబాలు ఆదారపడిఉన్నాయి మా వాహనాలు ఉచిత బస్సు సౌకర్యం వలన మా కుటుంబాలు జీవనం గడిసే పరిష్తితి లేదని తక్షణ ప్రభుత్వం ఆటో మ్యాజిక్ వాహనాల డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో మ్యాజిక్ డ్రైవర్లు యజమానులు పాల్గోన్నారు.




## వైభవోపేతంగా రామయ్య కళ్యాణం





**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## నేడు గణేష్ టెంపుల్‌లో రుద్రహోమం

**కొత్తగూడెం, డిసెంబర్ 10 – ప్రభాతవార్త:**

కొత్తగూడెం పట్టణంలోని శ్రీ విజయవిఘ్నేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో సోమవారం మాసశివరాత్రి సందర్భంగా మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అభిషేకాలు, అనంతరం అన్నాభిషేకం, రుద్రహోమం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఈవో సులోచన ఒక ప్రకటనలో తెలిపారు. రాత్రి 7 గంటలకు గంగాస్వర్ణదుర్గా సమేత శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి కల్యాణం, అనంతరం రాత్రి 8 గంటలకు భక్తులకు అన్నప్రసాద వితరణ జరుగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఆనందోత్సాహాల నడుమ పద్మశాలి సంఘం కార్తీక మానవనసమారాధన

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాద్రి శ్రీమార్కండేయ పద్మశాలి సంఘం భద్రాచలం ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక మాస వన భోజన కార్యక్రమం ఆనందోత్యాహాల నడుమ సాగింది. ఇరవెండిలోని సంతాన వేణుగోపాలస్వామి వారి ఆలయం నందు ఈ కార్యక్రమం జరగగా సంఘం ప్రెసిడెంట్ ఎం.గంగాధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ జీ.శ్రీనివాసరావు, సెక్రటరి చందనాల రవీందర్, ట్రెజరర్ జే.రాజేశ్వరరావులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాన్ని పద్మశాలి కులబాంధవ్యులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



## మేర సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన



**దమ్మపేట ఏజెన్సీ, డిసెంబర్ 10, ప్రభాతవార్త:**

దమ్మపేట మండల మేర సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాసం సందదర్భంగా వన సమారాధన కార్యక్రమాన్ని ముష్టిబండ గ్రామం , మల్లేశ్వర స్వామి గట్టు వద్ద నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముందుగా మహాశివుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉసిరి చెట్టుకు పూజలు నిర్వహించారు. అనంతరం పిల్లలకు మరియు మహిలళలు ఆటపాటలతో సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు గట్ల సర్వేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి గట్ల సతీష్, ట్రెజరర్ వానరాసి సాయి, జిల్లా సభ్యులు రావెల్లి అజయ్ కుమార్, గట్ల శ్రీనివాసరావు, రాఘవులు, పృథ్వి, నిమ్మల వెంకటేశ్వరరావు, డికొండ నర్సింహారావు, రాజారావు, రావెల్లి రమేష్ కుమార్, గట్ల వెంకన్న, కుమార స్వామి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మా గ్రామాన్ని పంచాయతీగా మార్చండి

### సీఎం రేవంత్‌రెడ్డికి వినతి



**దమ్మపేట ఏజెన్సీ, డిసెంబర్ 10, ప్రభాతవార్త:**

హైదరాబాదులో ప్రజా వేధిక వద్ద సీఎం రేవంత్‌రెడ్డిని దమ్మపేట మండల పరిధిలోని చిన్నగొల్లగూడెం గ్రామస్థులు కలిసి తమగ్రామాన్ని పంచాయతీగా మార్చాలని ఆదివారం వినతిపత్రం అందజేశారు. ఈ చిన్నగొల్లగూడెం గ్రామం ప్రస్తుతం పెద్ద గొల్లగూడెం గ్రామ పంచాయతీలో ఉందని, అందులో కలిసి ఉండటం వల్ల గ్రామంలో అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని తెలిపారు. చిన్నగొల్లగూడెం గ్రామంలో 835 మంది ఉన్నారని, 570 మంది ఓటు హక్కు కలిగి ఉన్నారని, మా యందు దయుంచి గ్రామాన్ని పంచాతీగా చేయాలని, తద్వారా మా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటామని సీఎం ఏవంత్‌రెడ్డికి కోరారు. సిఎంను కలిసిన వారిలో గుర్రం మల్లయయ, మచ్చల శివ, నాగరాజు, ఆరుమళ్ల పవణ్‌కుమార్, గుర్రం నాగరాజు తదితరులు న్నారు.

## గురువు అనుగ్రహం ఉంటే అంతే శుభమే

### హస్త సాముద్రిక సామ్రాట్, అమరావతి సిద్ధాంతి డాక్టర్ మాచిరాజు వేణుగోపాల్

**ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:**

శ్రీ సాయి భజన మండలి సిల్వర్ జూబ్లీ(25వ) వార్షికోత్సవ వేడుకలను వెంకటలక్ష్మి టాకీస్ రోడ్ వాసవీ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హస్త సాముద్రిక సామ్రాట్, అమరావతి సిద్ధాంతి డాక్టర్ మాచిరాజు వేణుగోపాల్ పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి, మాట్లాడారు. సాయినాథుని అనుగ్రహం ఉంటే తలపెట్టిన ఏ పనైనా ఏటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా పూర్తి అవుతాయని, సాయి అంటే గురువు అలాంటి గురువు అనుగ్రహం మనపై ఉండాలంటే నిత్యం సాయినాథుని ఆరాధిస్తూ ఉండాలని, ఈ భజన మండలికి సాయినాథుని పేరు పెట్టడం చాలా విశేషమని, ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించడం చాలా సంతోషకరమని అన్నారు. ఆ సాయినాథుడే నన్ను మీ మధ్యలోకి తీసుకొన్చి సాయినాథుని ప్రవచనాలు ప్రచారింప చేశారన్నారు. సాయినాథుని నిత్యం పూజించే భక్తులకు ఎల్లవేళలా బాబావారు తోడుగా ఉంటారని, గురువు యొక్క అనుగ్రహం ఏ శిష్యుడి మీద పడుతుందో ఆ శిష్యుడు ఈ ప్రపంచంలో దేనినైనా సాధిస్తారని అన్నారు. దత్తాత్రేయ గురు చరిత్ర, సాయిబాబా జీవిత చరిత్రను చదివని జన్మజన్మల పాపలకు ప్రక్షాళన కలుగుతుందని, అంత గొప్పది గురుతత్వం అని తెలిపారు. గురువు అనుగ్రహం ఉంటే అంత శుభమే కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సాయి భజన మండలి అధ్యక్షులు గన్నవరపు నాగేశ్వరరావు, వేములపల్లి వెంకటేశ్వరరావు, కటకం చిన్న బాబు, చెరుకురి కృష్ణ మూర్తి, చిన్ని కృష్ణారావు, అరవపల్లి నిరంజన్, పసుమర్తి లక్ష్మణరావు, కోదుమూరి మధుసూదన్, దమ్మాలపాటి సుధాకర్, చెన్న ప్రసాద్, ఇంకా వివిధ దేవాలయాల చైర్మన్‌లు, పుర ప్రముఖులు, కార్పొరేటర్లు, భక్తులు, ధాన్య మండలి సభ్యులు, విష్ణు సహస్ర బ్యాచ్ సభ్యులు, సత్యసాయి సేవా సమితి సభ్యులు అందరూ కలిపి 2500 మందికిపైగా పాల్గొన్నారు.





# మహాలక్ష్మీ పథకం చిరస్థాయిగా నిలుస్తుంది






**- మహిళల కష్టాలు గుర్తించడం అభినందనీయం**

**- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**- కొత్తగూడెం బస్టాండ్‌లో ఉచిత బస్సు సౌకర్యం ప్రారంభించిన ఎమ్మెల్యే**

**కొత్తగూడెం, డిసెంబర్ 10 - ప్రభాతవార్త:**

నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న మహాలక్ష్మీ పథకం చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం బస్టాండ్‌లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పథకాన్ని ఆదివారం ఆయన ప్రారంభించి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ... ఇచ్చిన హామీలు అమలు చేయడం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమవుతుందని అన్నారు. పగ్గాలు చేపట్టిన రోజే మహాలక్ష్మీ పథకం అమలు చేయడం అభినందనీయమని అన్నారు. మహిళల కష్టాలు గుర్తించి ఈ పథకాన్ని అమలు చేస్తుండటాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. ఈ పథకంలో భాగమైన రూ.500కు వంటగ్యాస్ సిలిండర్ కొద్ది రోజుల్లోనే అమలులోకి వస్తుందని అన్నారు. మహాలక్ష్మీ పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఆర్డీవో శిరీష, కౌన్సిలర్ ధర్మరాజు, డిపో మేనేజర్ బాణాల వెంకటేశ్వర్లు, సునీత, కందుల భాస్కర్, వంగా వెంకట్, బొంకూరి పరమేష్, రత్నకుమారి, ధనలక్ష్మీలు పాల్గొన్నారు.



## పాల్వంచలో దుప్పి మృతి

**పాల్వంచ, డిసెంబర్ 10 - ప్రభాతవార్త:**

పాల్వంచలోని నవభారత్ వద్ద జాతీయ రహదారిని దాటుతున్న క్రమంలో ఓ కారు వచ్చి అతివేగంగా ఢీ కొట్టడంతో అడవి దుప్పి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... ములకలపల్లి మండలం లోని అటవీ ప్రాంతా నుంచి వచ్చిన దుప్పి నవభారత్ వెంకటేశ్వరస్వామి ఆలయం గుట్టపై నుంచి రేగళ్ల అటవీ ప్రాంతంలోకి వెళ్లేందుకు రహదారి దాటుతుంది. ఈ క్రమంలో అతివేగంగా వచ్చిన కారు వచ్చి ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికులు వెంటనే అటవీ అధికారులకు సమాచారం అందించారు. పాల్వంచ పశువైద్యశాలలో పోస్టుమార్టం అనంతరం అటవీ ప్రాంతంలో దుప్పిని ఖననం చేశారు.

# ఆవిర్భావ సన్నాహక సమావేశం



**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 10**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సింగరేణి ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్లపై ఏరియా జీఎం దుర్గం రామచందర్ అధ్యక్షతన శనివారం రాత్రి స్థానిక జీఎం కార్యాయలం కాన్ఫిరెన్స్ హాల్ నందు నిర్వహించారు. ఈ సమావేశంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎంతో ఉత్సాహభరిత వాతావరణంలో జరుపుకుంటున్న సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఈ యేడాది ఘనంగా నిర్వహించుకునేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, భద్రాద్రి స్టేడియం వేడుకల కోసం ముస్తాబు చేయాలని ఏరియా అధికారులకు సూచించారు. ఈ నెల 19న సీఈఆర్ క్లబ్‌లో దీపాలంకరణ పోటీలు, 20న ఆటల పోటీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. సింగరేణీయులు వారి కుటుంబ సభ్యులు పోటీల్లో పాల్గొనాలన్నారు. ఈ సమావేశంలో ఏరియా ఎస్వోటూ జీఎం ఈసం కృష్ణయ్య, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, ఏఎస్వో వెంకటరమణ, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఎస్ఎంఎస్) నర్సింహాస్వామి, డీజీఎం(ఫైనాన్స్) అనురాధ, డీవైసీఎంవో డాక్టర్ మేరీ కుమారి, ఎంవీటీసీ మేనేజర్ లక్ష్మన్, ఇంజనీర్ రాజిరెడ్డి, పర్యావరణ అధికారి శ్రీనివాసరావు, డీవైఎస్ఈ శ్రీనివాస్, ప్రాజెక్టు ఇంజనీర్ రవీందర్, డీవైపీఎం అవినాష్, పర్సనల్ ఆఫీసర్లు సింగు శ్రీనివాస్, రామేశ్వర్‌రావు, నరేష్, సర్వే ఆఫీసర్ నబీ, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ జాన్‌వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ కార్డులను సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**పాల్వంచ, డిసెంబర్ 10 - ప్రభాతవార్త:**

పేద ప్రజల ఆరోగ్యం కోసం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ కార్డులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా ఆదివారం పాల్వంచలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన ఆరోగ్యశ్రీ కార్డుల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాల్వంచలోని ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సిబ్బంది ఏర్పాటు కోసం కృషి చేస్తానని, ఆస్పత్రికి వచ్చే పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో వైద్యాధికారులు శ్రద్ధ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, డీఎంహెచ్‌వో శి రీష, కొత్తగూడెం ఆర్డీవో శిరీష, పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ముక్కం టేశ్వరరావు, సోమరాజు దొర, నూకల రంగారావు, సాబీర్‌పాషాలు పాల్గొన్నారు.




## గ్రహణమొర్రి పిల్లలకు ఉచిత ఆపరేషన్లు

**- డీఈవో వెంకటేశ్వర చారీ**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 10 - ప్రభాతవార్త:**



బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, సమగ్ర శిక్ష తెలంగాణ వారి ఆధ్వర్యంలో డాక్టర్ ముకుందరెడ్డి సహకారంతో కొత్తగూడెంలోని రైటర్‌బస్తీలో ఉన్న భవిత కేంద్రంలో ఈ నెల 12వ తేదీన ఉదయం 10 గంటల నుంచి ఉచిత గ్రహణ మొర్రి (పెదవి చీలుక, అంగిలి చీలుక)కు సంబంధించిన స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించ బడుతుందని డీఈవో వెంకటేశ్వరచారీ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఆరు నెలల వయస్సు నుంచి 50 ఏళ్ల వయస్సు ఉన్న వారు ఈ శిబిరంలో హాజరై పరీక్షలు చేయించుకునే విధంగా మండల విద్యాధికారులు చర్యలు తీసుకోవాలని, మరింత సమాచారం కోసం జిల్లా కమ్యూనిటీ మొబలైజేషన్ అధికారి ఎస్‌కే సైదులు - 9848786166 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## మంత్రులకు స్వాగతం పలికిన సింగరేణి డైరెక్టర్లు

**కొత్తగూడెం, డిసెంబర్ 10 - ప్రభాతవార్త:**

నూతంనగా ఎమ్మెల్యేగా ఎంపికై మంత్రి పదవి స్వీకరించిన అనంతరం తొలిసారిగా జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులను సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వీకే శ్రీనివాస్, డైరెక్టర్ పీపీ వెంకటేశ్వరరెడ్డిలు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (పీపీ) వెంకటేశ్వర్‌రెడ్డి, జీఎం పర్సనల్ బసవయ్య, జీఎం సెక్యూరిటీ బీఆర్ దీక్షితులు, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ శశిధర్‌రాజు, సీనియర్‌సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్‌లు హాజరయ్యారు.

## సింగరేణి ఎన్నికలకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నాయకులు దూరంగా ఉండాలి

**-మణుగూరు ఏరియా హెచ్‌ఎంఎస్ బ్రాంచి వైస్ ప్రసిడెంట్ శ్రీలత**




మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 10 ః ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలో సింగరేణి వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు కాంగ్రెస్ గెలుపుకు మద్దతు ఇచ్చాయని ఈ నెల 27న జరగనున్న సింగరేణి గుర్తింపు ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, నాయకులు దూరంగా ఉండాలని మణుగూరు ఏరియా హెచ్‌ఎంఎస్ బ్రాంచి వైస్ ప్రసిడెంట్ కె.శ్రీలత అన్నారు. ఆమె ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ కార్మికుల హక్కుల కోసం పోరాడే హెచ్‌ఎంఎస్ సంఘాన్ని గెలిపించాలన్నారు. సింగరేణి కార్మికుల హక్కులు కాపాడే ట్రేడ్ యూనియన్ హెచ్‌ఎంఎస్ అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో అజార్‌ఖాన్, బొల్లం కుమారస్వామిలు పాల్గొన్నారు.

## ప్రశాతంగా ఎన్‌ఎంఎంఎస్ పరీక్ష

**- మూడు కేంద్రాల్లో 523 మంది హాజరు**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 10 - ప్రభాతవార్త:**



జిల్లాలో ఆదివారం జరిగిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరచారీ తెలిపారు. జిల్లాలో ఈ పరీక్ష నిర్వహణ కోసం మూడు సెంటర్లు ఏర్పాటు చేశామని, మొత్తం 536 మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా 523 మంది హాజరయ్యారు. 23 మంది గైర్హాజరయ్యారు.

# రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయాలి

- గత ప్రభుత్వం రద్దుచేసిన దాన్ని పునరుద్దరించాలి
- సమగ్ర భూ సర్వే నిర్వహించాలి
- ప్రభుత్వ భూముల్ని పరిరక్షించి హక్కులను కల్పించాలి
- రాష్ట్ర రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తీర్మానం
- టివిఆర్ఒడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేందర్



**ప్రభాతవార్త ఖమ్మం, డిసెంబర్ :**

తెలంగాణ గ్రామ రెవిన్యూ వ్యవస్థను గత ప్రభుత్వం రద్దు చేయడం వల్ల ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లిందని రాష్ట్ర రెవిన్యూ అధికారుల సంక్షేమ సంఘం తీర్మానించింది. ఆదివారం ఖమ్మంలోని టిటిడిసి సమావేశ మందిరంలో రాష్ట్ర స్థాయి 33 జిల్లాల కమిటీ సమస్యలతో కూడిన సమావేశం టివిఆర్ఒడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ రద్దుచేసిన ఈ వ్యవస్థను తిరిగి పునరుద్దరించి బలోపేతం చేయాలని కోరారు. గతంలో ప్రభుత్వం తొందరపాటు నిర్ణయాల వల్ల వీఆర్వోలు తమ హక్కులు కోల్పోయారని ఆనాటి ప్రభుత్వ పాలనలో సమస్త ప్రజలు సైతం ఇబ్బందులకు గురయ్యారని వాపోయారు. సమగ్ర భూ సర్వే నిర్వహించి ప్రతి అంగుళాన్ని గుర్తించడం ద్వారా ప్రభుత్వభూములను పరిరక్షిస్తూ పట్టాదారులకు శాస్వత ప్రాతిపదికన హక్కులు కల్పించాలని కోరారు. ఉద్యోగుల సర్వీసు నిబంధనలకు విరుద్ధంగా లాటరీ పద్దతిలో ఇతర శాఖల్లోకి సర్దుబాటు చేయడంవల్లన్ల ఉద్యోగుల హక్కులకు భంగం వాటిల్లిందని వాపోయారు. గత సర్వీసు జీరో చేయడంవల్ల సర్వీసులు కోల్పోయి పదోన్నతులు రాకుండా అర్హత లేని పోస్టులలో సర్దుబాటు చేశారని ఆవేదన వ్యక్త చేశారు. ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న వీఆర్వోలను సొసైటీ కార్పోరేషనలలో సర్దుబాటు చేసి తీరని అన్యాయం చేశారని పేర్కొన్నారు. జూనియర్ అసిస్టెంట్, సమాంతర పోస్టులలో భర్తీ చేయకుండా దిగువ స్థాయి అటెండర్, వాచ్‌మెన్, డ్రైవర్, వార్డ్ ఆఫీసర్, స్టోర్ కీపర్ లాంటి వాటిల్లో నియమించి అప్పటి ప్రభుత్వం చేతులు దులుపుకుందన్నారు. అర్హతలను బట్టి స్టెనో, సీనియర్ అసిస్టెంట్, సూపరిండెంట్ పోస్టుల్లో నియమించాల్సి వుండగా నిబంధనలకు విరుద్దంగా చేయడం శోచనీయమన్నారు. సొంత జిల్లాలో కాకుండా ఇతర జిల్లాల్లో బదిలీల పేరిట పంపడంవల్ల ఆర్థికంగా మానసికంగా తీవ్ర నష్టాన్ని అనుభవిస్తున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో అకాల మరణం చెందిన వీఆర్వోల కుటుంబాల్లో కారుణ్య నియామకాలు చేయకపోవడంతో ఆర్థికంగా విద్యా, వైద్య పరంగా అన్నీ రంగాల్లో నష్ట పోయామన్నారు. గతంలో ప్రభుత్వం నిరంకుశంగా ఉద్యోగుల హక్కులకు విరుద్దంగా బలవంతపు సర్దుబాటు చేయడం వలన జరిగిన నష్టాన్ని పున:పరిశీలించి నూతన ప్రభుత్వంలో న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా నూతన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ద్వారా తమ న్యాయమైన సమ స్యలు పరిష్కారం కొరకు త్వరలో రాష్ట్ర స్థాయి సంఘం స్వయంగా కలిసి విన్నవించాలని కోరుతూ వారికి శుభాకాంక్షలు తెల్పుతూ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ సమావేశంలో జిల్లా,అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి,కోశాధికారి షేక్ నాగుల్‌మీరా, చీమల నాగేంద్రబాబు,దారావత్ భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరాలే సుధాకర్, ఉపాధ్యక్షులు సున్నం రామారావు , రాష్ట్ర జిల్లా నాయకులు కొనబోయిన ప్రసాద్,భాస్కర్, పివి మోహన్, గార వెంకటరమణ, శీలం నరేంద్రప్రసాద్, వాసం వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.






## ఎస్సీ వర్గీకరణపై ఛలో ఢిల్లీ

**తెలంగాణ మాదిగ జెఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు పిడమర్తి రవి పిలుపు**

**ఖమ్మం,డిసెంబర్ 10, ప్రభాతవార్త ః**

ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ఈ శీతాకాల సమావేశంలోనే ప్రవేశపెట్టాలని తెలంగాణ మాదిగ జెఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు పిడమర్తి రవి ఆదివారం డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాదిగ రాజకీయ పోరాట వేధిక రాష్ట్ర చైర్మన్ వక్కలగడ్డ సోమచంద్రశేఖర్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ నెల 18,19తేదీలలో ఢిల్లీలో ధర్నా నిర్వహిస్తున్నామని, జంతర్‌మంతర్ వద్ద జరిగే ఈ ధర్నా కార్యక్రమానికి మాదిగ సోదరులు భారీగా తరలిరావాలని కోరారు. ఎస్సీ వర్గీకరణపై ప్రధాని మోడీ ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే0 బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. ఎస్సీల రిజర్వేషన్‌ను 20శాతానికి పెంచాలని, అందులో మాదిగలకు 12శాతం కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద కమ్యూనిటీగా ఉన్న మాదిగ కులానికి ఉప ముఖ్యమంత్రి పదవిని ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో మాదిగ జెఏసీ జిల్లా అధ్యక్షుడు నెమలి కిషోర్, ప్రధాన కార్యదర్శి మాతంగి అనిల్‌కుమార్, నాయకులు నామవరపు ఈశ్వర్, సిద్దాల తిరుమలరావు, నీరుగు గోపాలకృష్ణ, బొల్లం కళ్యాణ్, మనోహర్, రాజా, అంబేద్కర్, కొమ్ము విజేత తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం వైద్య సాయం రూ.10లక్షలు పథకం ప్రారంభం

**-ప్రారంభించిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

**భద్రాచలం ప్రభాతవార్త:**

ఆదివారం భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు భద్రాచలం ఏరియా ఆసుపత్రి నందు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం వైద్య సాయం రూ.10లక్షలు పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేయూత పథకం కింద రాజీవ్ ఆరోగ్య శ్రీ గరిష్ట పరిమితిని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. పేద ప్రజలకు ఇదొక వరం లాంటిందని ఆయన అన్నారు. ఈ పథకం శనివారం నుండి 10 లక్షల వరకు నగుతరహిత ప్రజలకు అందుబాటులో వస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జైన్, భద్రాచలం ఆర్డిఓ మంగీలాల్ తహసిల్దార్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## మేడే కానుకను కార్మికుల ఖాతాలో వెంటనే వేయాలి: ఐఎఫ్టియు డిమాండ్

**ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:**



తెలంగాణలో గత పాలకులు దశాబ్ద ఉత్సవాల సందర్భంగా మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు రూ.1000 ప్రకటించి ఆరు నెలలు దాటిన ఇంతవరకు కార్మికులకు ఇవ్వలేదని అధికారులు ఎంత చెప్పినా ఇవ్వటం లేదని ఐఎఫ్‌టియు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి.రామయ్య విమర్శించారు. ఖమ్మంలో రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో ఐఎఫ్‌టియు యూనియన్ అధ్యక్షులు జెట్టి గురవయ్య అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశంలో జి.రామయ్య మాటాడుతూ.. రాష్ట్రంలో అనేక మున్సిపాలిటీలో ఇస్తుంటే ఖమ్మంలో మాత్రం ఇంతవరకు ఇవ్వటం లేదని ఆరోపించారు. కార్మికులకు ఇవ్వాల్సిన డబ్బులు తక్షణమే వారి అకౌంట్‌లో వేయాలని, వెయ్యకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు తెలియజేశారు. అధికారంలో ఉన్న పాలకులు ఎన్నికల సందర్భంగా కార్మికులకకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టియు నగర అధ్యక్ష కార్యదర్శులు కంకణాల శ్రీనివాస్, కొయ్యల శ్రీనివాస్, తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టఇయు అనుబంధం నగర అధ్యక్షులు జిట్టి గురవయ్య, నగర కార్యదర్శి దున్న గురవయ్య, నగర్ నాయకులు నారాయణ, ప్రసాద్, పార్థు, వీరబాబు, మోహన్ రావు, ధర్మయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తలసేమియా చిన్నారులకు మందుల పంపిణీ

**ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:**



సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం తలసేమియా చిన్నారులకు ఉచిత మందులు పంపిణీ చేశారు. సంస్థ కోశాధికారి ప్రొద్దుటూరి రవిచంద్ర, డాక్టర్ నారాయణమూర్తిలు చిన్నారులకు మందులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తలసేమియాతో బాధపడుతున్న చిన్నారుల కోసం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ గత 14 సంవత్సరాలుగా ఉచితంగా రక్తాన్ని, మందులను అందించడంతో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తుందన్నారు. చిన్నారులు, తల్లిదండ్రులు సంస్థ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, వైద్యుల సూచనల మేరకు మందులను వినియోగించాలని సూచించారు. చిన్నారులకు రక్తం కొరత ఏర్పడడంతో సంస్థ ఆధ్వర్యంలో రితన్య ఆసుపత్రిలోని తలసేమియా డెకేర్ సెంటర్‌లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. చిన్నారుల బంధువులు, కుటుంబ సభ్యులు రక్తదానం చేసి, దాతలు ముందుకొచ్చి తమ పిల్లలకు రక్తదానం చేయాలని కోరారు. అనంతరం సంస్థ అధ్యక్షుడు డాక్టర్ రాజేష్ గార్గె జన్మదిన వేడుకలను చిన్నారులు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ప్రొద్దుటూరి ఉదయ్ భాస్కర్, నెల్లూరి ఉపేందర్, వి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మంత్రులకు ఘన స్వాగతం

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర నూతన మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసి భద్రాచలం సీతారామచంద్రస్వామి వారి దర్శనానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రులు ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనసభ్యులకు మండల పరిధిలోని పినపాక పట్టి నగర్ వద్ద ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులతో పాటు పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు వెంకటేశ్వర్లు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన శాసనసభ్యులను పూలమాల వేసి బొకేలు అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. భారీ జన సందోహం మధ్య ర్యాలీగా బయలుదేరి సారపాకలోని ఐటీసీ గెస్ట్ హౌస్‌కు చేరుకున్నారు. గెస్ట్ హౌస్ వద్ద జిల్లా కలెక్టర్



ప్రియాంక అలా, ఐటీడీఏ పిఓ ప్రత్యేక పూలబుకే అందించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆధ్వర్యంలో పోలీసులచే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి దర్శనానికి బయలుదేరి సమయంలో సారపాక ప్రధాన కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండలంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# సమస్యల పరిష్కారం టీబీజీకేఎస్‌తోనే సాధ్యం

### -ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా పని చేయాలి-మణుగూరు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 10 :*

సింగరేణి కార్మికుల శ్రేయస్సే లక్ష్యమని, సమస్యల పరిష్కారం టీబీజీకేఎస్‌తోనే సాధ్యమని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) మణుగూరు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఏరియా పీవీ కాలనీలోని జయశంకర్‌సార్ భవన్ టీబీజీకేఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 27న జరగనున్న సింగరేణి






గుర్తింపు సంఘం ఎన్నికల్లో టీబీజీకేఎస్‌ను గెలపించేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. యూనియన్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రత్యేక చొరవతో మునుపెన్నడూలేని విధంగా అనేక హక్కులు సాధించుకోవడం జరిగిందన్నారు. సుమారు 60పైగా హక్కులు సాధించిన చరిత్ర టీబీజీకేఎస్‌కే దక్కిందన్నారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు అబ్దుల్ రవూఫ్, డి.వీరభద్రయ్య, కాపా శివాజీ, సీహెచ్‌వీ రెడ్డి, బానోతు కృష్ణ, రమేష్, టంగుటూరి శ్రీనివాస్, అన్ని గనులు, డిపార్టుమెంట్ల ఫిట్ సెక్రటరీలు, కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆవిర్భావ సన్నాహక సమావేశం

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 10*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సింగరేణి ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్లపై ఏరియా జీఎం దుర్గం రామచందర్ అధ్యక్షతన శనివారం రాత్రి స్థానిక జీఎం కార్యాయలం కాన్ఫిరెన్స్ హాల్ నందు నిర్వహించారు. ఈ సమావేశంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎంతో ఉత్సాహభరిత వాతావరణంలో జరుపుకుంటున్న సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఈ యేడాది ఘనంగా నిర్వహించుకునేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, భద్రాద్రి స్టేడియం వేడుకల కోసం ముస్తాబు చేయాలని ఏరియా అధికారులకు సూచించారు. ఈ నెల 19న సీఈఆర్ క్లబ్‌లో దీపాలంకరణ పోటీలు, 20న ఆటల పోటీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. సింగరేణీయులు వారి కుటుంబ సభ్యులు పోటీల్లో పాల్గొనాలన్నారు. ఈ సమావేశంలో ఏరియా ఎస్వోటూ జీఎం ఈసం కృష్ణయ్య, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, ఏఎస్వో వెంకటరమణ, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్,



డీజీఎం(ఎస్ఎంఎస్) నర్సింహాస్వామి, డీజీఎం(ఫైనాన్స్) అనురాధ, డీవైసీఎంవో డాక్టర్ మేరీ కుమారి, ఎంవీటీసీ మేనేజర్ లక్ష్మన్, ఇంజనీర్ రాజిరెడ్డి, పర్యావరణ అధికారి శ్రీనివాసరావు, డీవైఎస్ఈ శ్రీనివాస్, ప్రాజెక్టు ఇంజనీర్ రవీందర్, డీవైపీఎం అవినాష్, పర్సనల్ ఆఫీసర్లు సింగు శ్రీనివాస్, రామేశ్వర్‌రావు, నరేష్, సర్వే ఆఫీసర్ నబీ, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ జాన్‌వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

# గుప్పు మంటున్న గుడుంబా..

### - గ్రామీణ ప్రాంతాల్లో పెరుగుతున్నా తయారీ -గుట్టు చప్పుడు కాకుండా నాటుసారా వ్యాపారం

### - దేశీదారు తాగి అనారోగ్యం పాలవుతున్న ప్రజలు

*కరకగూడెం,ప్రభాతవార్త:*

పల్లెల్లో గుడంబా మళ్లీ గుప్పుమంటోంది.తక్కువ ధరకే ఎక్కువ మత్తు వస్తుందని మందుబాబులు తెగ తాగేస్తున్నారు...కొంతకాలంగా స్తబ్దుగా ఉన్న నాటుసారా తయారీ మళ్లీ పుంజుకుంటోంది గుడుంబా తయారీ దారులు గ్రామ శివారు ప్రాంతాల్లో గుట్టుగా ఈ దందా సాగిస్తున్నారు గుట్టు చప్పుడు కాకుండా తయారు చేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తు సొమ్ము చేసుకుంటున్నారు.మద్యం ధరలు ఎక్కువగా ఉండంతో పేద మధ్య తరగతి వర్గాలకు చెందిన వారు తక్కువ ధరలో లబించే గుడంబా వైపు మరలుతున్నారు దీంతో పల్లెలతో పాటు పట్టణాల్లోనూ నాటుసారా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి.అధికారులు అడపాదడప తనిఖీలు చేపడుతున్నా అడ్డుకట్ట పడటం లేదు.దీని కారణంగా గుడుంబా తాగేవారు అనారోగ్యం పాలవుతున్నారు.ఇటీవల నాటుసారా వ్యాపారం కరకగూడెం మండలంలో జోరుగా సాగుతోంది.దీన్ని కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.గుడుంబాను నిరోదించాల్సిన సంభదిత ఎక్సైజ్ అధికారులు మూలాలపై దృష్టి పెట్టకుండా అపపాదడప దాడులు చేస్తూ అమ్మకం దారులకు అడ్డుకట్ట వేయలేక పోతున్నారనే విమర్శలు వస్తున్నాయి.



### అడవులు.. పొలాలే అడ్డాలుగా..

గుడుంబా తయారీకి వ్యవసాయ పంటల వద్ద..అడవులను అడ్డాలుగా చేసుకుంటున్నారు.ఎవరికీ కనిపించకుండా రహస్యంగా ఉండేందుకు ఈ ప్రదేశాలను ఎంచుకుంటున్నారు.బెల్లం ఊట ఏర్పాటు చేసేందకు బట్టిలను మండించేందుకు దగ్గరలోనే కలప దొరుకుతుండటం,ఎక్సైజ్ శాఖ అధికారులు కంట పడకుండా ఉండటం కలిసి వస్తోంది.అందుకే ఈ ప్రాంతాలను ఎంచుకొని తయారు చేస్తున్నారు.అక్కడి నుంచి గ్రామలాకు పట్టణాలకు ఎగుమతి అవుతోంది ఈ దందాతో గుట్టుగా విక్రయాలు చేస్తూ నాటుసారా రవాణా దారులు అడ్డగోలుగా సంపాదిస్తున్నారు.

### గుడుంబా పై నిఘా కరువు

మండలంలో నిషేధిత గుడంబా పై ఎక్సైజ్ శాఖ ప్రత్యేక నిఘా పెట్టలేక పోతుందనే విమర్శలు వస్తున్నాయి.ప్రధానంగా నాటుసారా తయారు చేసే మూలాలపై సంబధిత శాఖ అధికారులు దృష్టి సారించకపోవడంతో విచ్చలవిడిగా నాటుసారా తయారవుతుందనే వాదన వినిపిస్తోంది.సారా అమ్మకాలు ఆగాలంటే తయారీ మూలాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది,గుట్టుగా తయారు చేస్తూ వివిధ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు.కొందరు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురాశతో గుడుంబాను పెద్ద ఎత్తున తయారు చేస్తూ ఇతర ప్రాంతలకు తరలిస్తున్నారు.అప్పుడపుడు ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించి సారా అమ్మకాలపై వెతుకుతున్నారు.మూలాలను వెతకకుండా ఎక్కడో ఒక చోట దాడులు నిర్వహిస్తున్నారు.సారా ఎక్కడ తయారు చేస్తున్నారో గుర్తించి పక్కా వ్యూహంతో దాడులు చేస్తే అసలు నిందితులు దొరికే అవకాశం ఉంది.అదే విదంగా ఇతర ప్రాంతాలకు తరలించే వారిపై నిఘా పెడితే బాగుంటుందని మద్యం వ్యాపారులు అంటున్నారు..

# నేడు ఎమ్మెల్యే పాయం పర్యటన

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 10 :*



ఈ నెల 11న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మండలంలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అమలులో భాగంగా ఉదయం 10:30 నిమిశాలకు స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో చేయూత రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ప్రారంభించనున్నారు. అదేవిధంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మహాలక్ష్మీ స్కీంను ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి నుండి బస్సు డిపో వరకు ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి మహిళలు, అధికారులు, ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని మణుగూరు తహసీల్దార్ వి.రాఘవరెడ్డి ఆదివారం తెలిపారు.

# మహిళల హక్కులపై అవగాహన



*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 10 :*

అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా సమితి సింగారంలోని సబ్ సెంటర్ ఆవరణలో ఆదివారం సోషల్ వర్కర్ వై.ప్రభాకర్ ఆధ్వర్యంలో మహిళల హక్కులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళల హక్కులు అనే అంశంపై డిబెట్ కాంఫిటీషన్ నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం స్థానిక సర్పంచ్ బచ్చల భారతి మాట్లాడుతూ మహిళల హక్కుల గురించి ప్రతి ఒక్క మహిళ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గౌసియా, శ్రీదేవి, ఆశ, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఎన్నికలకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నాయకులు దూరంగా ఉండాలి

### -మణుగూరు ఏరియా హెచ్‌ఎంఎస్ బ్రాంచి వైస్ ప్రసిడెంట్ శ్రీలత

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 10 :*



ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలో సింగరేణి వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు కాంగ్రెస్ గెలుపుకు మద్దతు ఇచ్చాయని ఈ నెల 27న జరగనున్న సింగరేణి గుర్తింపు ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, నాయకులు దూరంగా ఉండాలని మణుగూరు ఏరియా హెచ్ఎంఎస్ బ్రాంచి వైస్ ప్రసిడెంట్ కె.శ్రీలత అన్నారు. ఆమె ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ కార్మికుల హక్కుల కోసం పోరాడే హెచ్ఎంఎస్ సంఘాన్ని గెలిపించాలన్నారు. సింగరేణి కార్మికుల హక్కులు కాపాడే ట్రేడ్ యూనియన్ హెచ్ఎంఎస్ అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో అజార్‌ఖాన్, బొల్లం కుమారస్వామిలు పాల్గొన్నారు.

# ప్రసైల్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ లాంచ్

**ఆలేరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** పట్టణ పరిధిలో ప్రసయిల్ ఇన్ఫ్రాప్రైవేట్ లిమిటెడ్ వారి రాజ్ సాయి ఫేస్ 2 వెంచర్‌ను చైర్మన్ బి.ప్రసన్న కుమార్ జ్యోతి ప్రజ్ఞ వెలిగింది బ్రౌచర్ లాంచ్ చేసి ఘనంగా ప్రారంభించారు. 30 ఎకరాల వెంచర్‌ను గేటెడ్ కమ్యూనిటితో 100 శాతం వాస్తు క్లియర్ టైటిల్, డిటీసీపి పర్మిషన్‌తో అత్యాధునిక హంగులతో, సువిశాల వాతావరణంలో ఉందని అన్నారు. యాదాద్రికి సమీపంలో హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారికి అతి దగ్గరలో ఉందని తెలియజేశారు.




# ఉర్సోత్సవం...సర్వమత సమ్మేళనం

**-21వ ఉర్సుతో అటవీప్రాంతంలో ఆధ్మాత్మిక శోభ -నేడు ప్రారంభం కానున్న ఉర్సుమహోత్సవం**

**-దేశంలోనే సర్వమత సమ్మేళనంగా విరాజిల్లుతున్న నాగుల్‌మీరా ఉర్సు**

**-మతాలకు అతీతంగా ఉర్సువేడుకల్లో పాల్గొననున్న భక్తజనం**

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:* భిన్నత్వంలో ఏకత్వం..సర్వమత సమ్మేళనంగా ప్రపంచంలోనే భారత దేశానికి ప్రత్యేక గుర్తింపు ఉంది..కుల మతాలకు అతీతంగా ఇల్లెందు మండలంలోని సత్యనారాయణపురం అటవీ ప్రాంతంలో జరగబోయే హాజరత్ నాగుల్‌మీరా ఉర్సు వేడుకలు కనువిందు చేయనున్నాయి..దర్గా అంటే కేవలం ముస్లీంలు మాత్రమే పాల్గొంటారనేది అందరి ఆలోచన..కానీ అందుకు భిన్నంగా అన్ని మతాల వారు కలసి వేడుకగా ఉర్సు ఉత్సవాలను ప్రతి యేటా ఇల్లెందులో నిర్వహిస్తూ వస్తుండటం విశేషం..కేవలం పదుల సంఖ్యలో పాల్గొనే వేడుకగా ప్రారంభమైన



ఉర్సు వేడుకలు నేడు దేశనలుమూలల నుంచి భక్తులు ఉర్సు వేడుకల్లో పాల్గొనేందుకు ఇల్లెందుకు పయనమవుతుండటం చెప్పుకోదగ్గ విశేషం. రెండు రోజుల పాటు జరిగే ఈ ఉర్సు వేడుకల సన్నాహక కార్యక్రమం ఆదివారం సత్యనారాయణపురం గ్రామం నుంచి పవిత్రజలాలను దర్గాకు తీసుకెళ్లే పవిత్ర



ఘట్టంతో ప్రారంభమైందని చెప్పొచ్చు. ఈ వేడుకల్లో హిందువులు, ముస్లీంలు అనే బేదాభిప్రాయం లేకుండా వేడుకల్లో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలను నిర్వహిస్తూ ఉంటారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని హాజరత్ నాగుల్ మీరా దర్గా షరీఫ్ నుంచి పవిత్ర సందల్‌ను సత్యనారాయణ పురంలో కొలువైన





హాజరత్ నాగుల్‌మీరా మౌలాచాంద్ దర్గా షరీఫ్‌కు ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో ఊరేగింపుగా తీసుకెళ్తారు. పవిత్ర సందల్ తరలింపుతో ప్రారంభమయ్యే ఉర్సు వేడుకలు మంగళవారం 12వ తేదీన వేడుకలకు సంబందించిన అసలైన ఘట్ట ఆవిష్కృతమవుతుందనే చెప్పొచ్చు.

***12వ తేదీన ఆవిష్కృతం కానున్న ఘట్టం..***

ఉర్సు వేడుకల్లో ముఖ్యమైన ఘట్టం 12వ తేదీ మంగళవారం ఆవిష్కృతం కానుంది. పట్టణంలోని నెం.2 బస్తీలోగల హాజరత్ నాగుల్ మీరా దర్గా షరీఫ్ నుంచి సత్యనారాయణపురంలోగల హాజరత్ నాగుల్



మీరా మౌలా చాంద్ దర్గా షరీఫ్ వరకు నిషానీలను గుర్రపు బగ్గీలు, షరీఫ్‌లు, ప్రత్యేక వాహనాలలో పట్టణంలోని పుర వీధుల మీదుగా ఊరేగింపుగా తీసుకెళ్తారు. ఈ క్రమంలో ఊరేగింపులో బాగంగా సాంప్రదాయ బద్ధమైన కోమ్ము డప్పు నాట్యాలు తదితర సాంప్రదాయమైన వాయిద్యాలు ఎంతగానో ఆకట్టుకోనున్నాయి. అంతే కాదు ఈ ఊరేగింపులో అయ్యప్పలు సైతం పాల్గొని సర్వమత సమ్మేళనానికి చిహ్నాంగా నిలుస్తారనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. సత్యనారాయణపురంలోని అటవీప్రాంతంలో వెలసిన దర్గాకు నిషానీలు చేరుకున్న అనంతరం పూజారీ లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం వేలాదిగా తరలివచ్చే భక్తులకు అన్నప్రసాదాలను సైతం ఏర్పాటు చేస్తారు. ఏది ఏమైనా ఉర్సు వేడుకల సందర్భంగా ఈ రెండు రోజుల పాటు శాంతి, ప్రేమ, సహృదయాలతో ప్రజలు భక్తి పారవశ్యంతో పూజల్లో పాల్గొనడం విశేషం.

## కాళీమాత ఆలయంలో కార్తీకమాస వనభోజనం



*ఇల్లందు,అర్బన్,డిసెంబర్10,ప్రబాతవార్త:* పట్టణంలోని చెరువుకట్టకు అనుకోని ఉన్న కాళీమాత ఆలయంలో ఆదివారం కార్తీకమాస వనభోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగమహిళా సోదరిమణులు భక్తు శ్రద్ధలతో, సంస్కృతి, సాంప్రదాయలకు అనుగుణంగ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాఎన్ని నిర్వహించారు. ఈ కార్యాక్రమాన్ని స్ధానిక వార్డు కౌన్సిలర్ కటకం పద్మావతి అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## నేటి నుంచి సత్యనారాయణపురంలో ఉర్స్ ఉత్సవాలు

*ఇల్లందు,అర్బన్,డిసెంబర్10, ప్రబాతవార్త:*



పట్టణంలోని సత్యనారయణపురం గ్రామ శివారు అటవీ ప్రాంతంలో ఉన్న హాజరత్ నాగుల్‌మీరా దర్గాషరీష్ చీల్లాలో నేటి నుంచి రెండు రోజులపాటు ఉర్స్ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపార. మొదటి రోజు సందల్ కార్యక్రమం సాయంత్రం 5 గంటలకు ప్రారంభకానుంది. రెండో రోజుమంగళవారం దోనంబర్ బస్తీలో ఉన్న దర్గా నుంచి ఉదయం 8గంటల నుంచి ఉర్స్ ఉత్సవాల ఊరేగింపు యాత్ర ప్రారంభకానుంది. ఈ ఊరేగింపులోపలు రకాల నృత్యప్రదర్శనలు. నాట్యలు గుర్రపు బగ్గీలు, ఓంటెలు వంటి వాటిలో ఊరేగింపులో ఉండనున్నయి.

## మహిళలకు వరం...మహాలక్ష్మి పథకం

**-మహిళా సాధికార దిశగా తొలి అడుగు**

**-శాసనసభ్యులు మందుల సామేలు**



*తుంగతుర్తి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:* మహిళలకు వరం మహాలక్ష్మి పథకమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. ఆదివారం నియోజకవర్గ స్థాయిలో మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సేవలో ప్రజా ప్రభుత్వమన్నారు. ప్రతి మహిళ పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్‌లో ఉచితంగా సురక్షితంగా తెలంగాణంతట ప్రయాణం చేయవచ్చని మహిళ సాధికారత దిశగా తొలి అడుగు మహాలక్ష్మి పథకమని అన్నారు. ముందుగా జెండా ఊపి బస్సును ప్రారంభించి మహిళలతో పల్లె వెలుగులో ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో డిఎం సురేందర్, పిడి కిరణ్‌కుమార్, మహిళలు, కాంగ్రెస్ నాయకులు, ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ ఆరోగ్యశ్రీ..మహా అద్భుత పథకం

**ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం**

*తుంగతుర్తి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:* పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. ఆదివారం తుంగతుర్తిలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్యక్రమానికి శాసనసభ్యులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అమలు చేసే ప్రతి పథకాన్ని నియోజకవర్గ ప్రజలకు అందుతాయని ఆదిశగా కృషి చేస్తానని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రాజీవ్ ఆరోగ్యశ్రీ అందుతుందని, ప్రభుత్వం 5 లక్షల నుండి 10లక్షలకు వైద్య సహాయం అందిస్తుందని పేదలకు కార్పోరేట్ స్థాయిలో వైద్యం అందుతుందని వెల్లడించారు. మెనిఫెస్టోలో ప్రజలకు చెప్పిన 6 గ్యారంటీలలో ముందుగా మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం అమలుతో పేదల సంతోషం వెలకట్టలేనిదని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో మౌళిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తానని అన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించే దిశగా తుంగతుర్తి, మోత్కుర్ సామాజిక ఆరోగ్య కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని అన్నారు. తదుపరి రాజీవ్ ఆరోగ్యశ్రీ గోడ పత్రికను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. పిల్లల చదువులు దృష్ట్యా గొట్టిపర్తికి పల్లెవెలుగు బస్సుకోసం ముందుగా ఆర్‌టిసి అధికారులకు దరఖాస్తు అందజేసి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు. గతంలో నేను కూడా ఆరోగ్యశ్రీ ద్వారా గుండె ఆపరేషన్ చేయించుకున్నానని ఈ సందర్భంగా గుర్తు చేశ్రారు. నియోజకవర్గానికి మొదటి సారిగా వచ్చిన శాసనసభ్యులకు ప్రజలు, నాయకులు, ఉదయమనాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిడి కిరణ్‌కుమార్, డా.కోటాచలం, డా.వెంకటరమణ, డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న ఉన్నారు.

## కొబ్బరి రైతుల విజ్ఞాన యాత్ర ప్రారంభం

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 10 ప్రభాతవార్త:*

కొబ్బరి అభివృద్ధి బోర్డు ఆధ్వర్యంలో శనివారం కొబ్బరి రైతుల విజ్ఞాన యాత్రను ప్రారంభించడం జరిగింది. స్థానిక కొబ్బరి విత్తనోత్పత్తి క్షేత్రం వద్ద బస్‌ను జెండా ఊపి ప్రారంభించారు. అశ్వారావుపేట టు తమిళనాడు లోని పొల్లాచి వరకు జరిగే ఈ విజ్ఞాన యాత్రలో అశ్వారావుపేట, దమ్మపేట, సత్తుపల్లి రైతులు పాల్గొననుండగా కొబ్బరి తోటల పరిశీలన, అనుబంధ పరిశ్రమలు, ఉత్పత్తులు పరిశీలించనున్నారు. ఈ యాత్రలో క్షేత్ర అదికారి కిరణ్, కొబ్బరి రైతు సంఘం అధ్యక్షులు ఆలపాటి రామ్మోహన్‌రావు, కొక్కెరపాటి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి కోదాడలో ఘన స్వాగతం

*కోదాడ రూరల్, డిసెంబర్ 10 ప్రభాతవార్త*

ఎన్నికల్లో గెలుపొంది అసెంబ్లీలో ప్రమాణ సీ వ్కారం చేసిన ఎమె ్మల్యే నలమాద పద్మావతిరెడ్డికి ఆదివారం కోదాడలో ఘన స్వాగతం లభించింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు బైపాస్ రోడ్డు నుండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు బైక్ ర్యాలీగా ఆమెను కోదాడకు తీసుకువచ్చారు. ఈ సందర్బంగా ఆమె బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించిన కోదాడ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో రెండింటిని అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే అమలు చేసి చూపించామన్నారు. అనంతరం కోదాడ ఆర్టీసి బస్టాండ్‌లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభించారు. మహిళలతో కలిసి బస్సు ఎక్కారు. కోదాడ ప్రభుత్వ వైద్యశాలను సందర్శించి ప్రభుత్వం కల్పించిన రూ. 10 లక్షల ఆరోగ్య భీమా పథకాన్ని ప్రారంభించారు. పలువురు నేతలు ఆమెను గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డీవో సూర్యనారాయణ, మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, చింత



కుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, వంగవీటి రామారావు, ఎర్నేని వెంకటరత్నం బాబు, మందలపు కృష్ణకుమారి, పార సీతయ్య, మహబూబ్‌జానీ, కాటంరెడ్డి ప్రసాద్‌రెడ్డి, ఈదుల కృష్ణయ్య, రామినేని శ్రీనివాసరావు, డేగబాబు, గరిణె శ్రీధర్, బత్తినేని హనుమంతరావు, కొల్లా కోటిరెడ్డి, షాబుద్దీన్, మల్లీశ్వరి, మంగమణి, చందా నిర్మల, సామినేని ప్రమీల, పబ్బాగీత పాల్గొన్నారు.

# వైభవంగా ఆర్యవైశ్య కార్తీక వనసమారాధన

*కోదాడ రూరల్, డిసెంబర్ 10 ప్రభాతవార్త*

కార్తీక మాసం చివరి ఆదివారం కోదాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజన కార్యక్రమం వైభవంగా నిర్వహించుకున్నారు. మున్సిపల్ పరిధి లోని రామిరెడ్డిపాలెంలో గల నాగుబండి లక్ష్మయ్య తోటలో ఆర్యవైశ్యులు ఈ కార్య క్రమాన్ని నిర్వహించుకున్నారు. ఉదయం నుండి ఆర్యవైశ్య మహిళలు భారీగా తోటకు చేరుకుని కార్తీకమాస వ్రత, ప్రత్యేక పూజలను భక్తిశ్రద్దలతో నిర్వహించు కున్నారు. ఆవోపా పట్టణ అధ్యక్షుడు ఇమ్మడి రమేష్ ఆధ్వర్యంలో మహిళలకు, పిల్లలకు వివిధ ఆటల పోటీలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు నిర్వహణ కమిటీ వారిచే అందజేశారు. సుమారుగా 4 వేల మందికి పైగా ఈ కార్యక్రమంలో



పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం 5 గంటల వరకు కోలాహలంగా వేడుకగా కార్తీక వనసమారాధన కార్యక్రమం నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పైడిమర్రి నారాయణరావు, పందిరి సత్యనారాయణ, సంఘ నాయకులు గరిణె శ్రీధర్, యాదా సుధాకర్, వంగవీటి శ్రీనివాస్, పందిరి రఘువర ప్రసాద్, వెంపటి మధు, గరిణె కోటేశ్వరరావు, వాసవి యూత్ క్లబ్ భాద్యు లు అనంత చక్రవర్తి, డాక్టర్ వంగవీటి భరత్ చంద్ర, ఒరుగంటి నిఖిల్, యాదా కిరణ్, బెలిదె భరత్, బొడ్ల వశిష్ట, కందిబండ శ్రీ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి ఘన స్వాగతం

*మునగాల, డిసెంబర్ 10 ప్రభాతవార్త*

కోదాడ ఎమ్మెల్యేగా అసెంబ్లీ ప్రమాణ సీ వ్కారం చేసిన అనంతరం తొలిసారిగా కోదాడ నియోజకవర్గానికి విచ్చేస్తున్న ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డికి ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు 65వ నెంబర్ జాతీయ రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించిన కోదాడ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో రెండింటిని అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే అమలు చేసి చూపించామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, ఎంపిపి యలకా బిందు, నాయకులు



చింతకుంట్ల లక్ష్మీ నారాయణరెడ్డి, ఎర్నేని బాబు, వంగవీటి రామారావు, నల్లపాటి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, సామినేని ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో కోటి దీపోత్సవం

*చౌటుప్పల్, డిసెంబర్, 10 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి ఆలయంలో కార్తీక మాసంను పురస్కరించుకుని గాంధీ గ్లోబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కోటి దీపోత్సవ వేడుకలను ఆదివారం కన్నుల పండుగగా నిర్వహించారు. ఆలయంలో పత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో వెన్‌రెడ్డి సంధ్య, ఉజ్జిని మంజుల, బొబ్బిళ్ల సంధ్యలతో పాటు పెద్ద సంఖ్యలో గాంధీ గ్లోబుల్ ట్రస్టు ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

## నేడు రాజీవ్ ఆరోగ్యశ్రీని ప్రారంభించనున్న ఎమ్మెల్యే

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 10 ప్రభాతవార్త:*

నేడు అనగా సోమవారం మండల కేంద్రం అశ్వారావుపేటలో గల కమ్యునిటి హెల్త్ సెంటర్‌లో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించనున్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం జారె ఆదినారాయణ మొట్టమొదటి కార్యక్రమం కాగా ఈ పథకం ద్వారా రూ.10లక్షల వరకూ పేదలకు లబ్దిచేకూరనుంది.




## కాళికాంబ సప్తశతి తృతీయ గ్రంథం ఆవిష్కరణ



*అశ్వారావుపేట టౌన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట పట్టణానికి చెందిన సాహితీవేత్త డాక్టర్ సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు రచించిన శతక సాహిత్యంలో మణిపూస కాళికాంబసప్త శతి తృతీయ గ్రంధాన్ని ఆవిష్కరించబడింది. హైదరాబాద్‌లో శనివారం విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సనాతన సాహితి వారు ముద్రించిన శతకసాహిత్యంలో మణిపూస, నాగరఖండం అనే రెండు గ్రంధాలను ఆవిష్కరించి పలువురికి అందజేశారు. అనంతరం వాటి గురించి వక్తలు వివరించారు. ఈ సందర్భంగా సభాపతి గౌరిశంకర్



మాట్లాడుతూ బ్రహ్మంగారు వ్రాసిన కాళికాంబ సప్తశతిపై వచ్చిన పరిశోధనా గ్రంధాల్లో ప్రభాకరాచార్యులు యొక్క పరిశోధన రచన అద్భుతమని అన్నారు. ఇంకా మరిన్ని పరిశోధనలు ఈ పద్యాలపై రావాలని ఆకాంక్షించారు. అనంతరం సాహితి ఘనాపాటి పెదపాటి నాగేశ్వరరావు, ద్రవిడ విశ్వవిద్యాలయం విశ్రాంతా చార్యులు బ్రహ్మశ్రీ పులికొండ సుబ్బాచారి, పండితులు ఎర్రోజు లక్ష్మణాచార్యులు, సనాతన సాహితి వ్యవస్థాపకులు పలుకూరి చంద్రప్రకాశరావు, గార్లపాటి గురుబ్రహ్మాచార్యులు, నూతలపాటి వెంకటరత్నశర్మ, వీరబ్రహ్మేంద్రాచార్య తదితరుల వక్తల ఆధ్వర్యంలో ప్రభాకరాచార్యులను సభలో ఘనంగా శాలువాలతో సత్కరించారు.

## కేంద్రమంత్రిని కలిసిన పొగాకు రైతులు

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 10 ప్రభాతవార్త:*


పొగాకు సాగు చేసే రైతులు కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్‌ను కలుసుకొని పలు సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. శనివారం ఎపి



పర్యటనలో ఉన్న కేంద్రమంత్రిని, మాజీ ఎంపి డి పురందేశ్వరిని పొగాకు బోర్డు చైర్మన్ యశ్వంత్ ఆధ్వర్యంలో కలిసి మిచౌంగ్ తుఫాన్‌తో పొగాకు సాగు చేస్తున్న రైతులకు తీవ్ర నష్టం జరిగిందని ప్రభుత్వం తరపున ఆదుకోవాలని కోరారు. అదేవ ఇధంగా బేరన్‌కు రూ.1లక్ష తక్షణమే తక్కువ వడ్డీతో రుణ సదుపాయం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరాటం రెడ్డిబాబు, సత్రం వెంకటరావు, పరిమి రాంబాబు, వివిఎస్ ప్రకాషరావు, మాగంటి బాబు తదితరులు ఉన్నారు.

# కారేపల్లిలో ఘనంగా అయ్యప్పల ఇరుముడి



**కారేపలి, డిసెంబర్ 10, ప్రభాతవార్త :**
కారేపల్లి సాయి మందిరంలోని అయ్యప్ప పీఠం మాలదారులు ఆదివారం ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. 41రోజులు మండల దీక్ష చేసిన అయ్యప్ప మాలదారులు మొక్కులు తీర్చుకోవటానికి ఇరుముడిని ఎత్తుకొని శబరి బయలు దేరారు. శబరి యాత్ర సందర్బంగా ఆయ్యప్ప ఇరుముడిని గురుస్వాములు పాలిక సారయ్య, గుగులోత్ రాందాస్, తేజావత్ శంకర్, కేతిమళ్ళ శ్రీను, సంగు సాయి, పాలిక శ్రీనుల మార్గదర్శకత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా అయ్యప్ప శరణఘోషతో కారేపల్లి మారుమోగ్రింది. ఇరుముడి కార్యక్రమానికి ఇన్‌కం ట్యాక్స్ కమీషనర్ లావుడ్యా జీవన్‌లాల్ హాజరై పీఠం వద్ద పూజలు నిర్వహించారు. అయ్యప్పల ఆశీస్సులను తీసుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... అయ్యప్ప యాత్ర విజయవంతం కావాలని, రాష్ట్రం సుఖశాంతులతో వర్ధిల్లాలని స్వామిని కోరుకోవాలని ఆకాంక్షించారు. ఇరుముడికి భారీగా జనం రావటంతో నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రజక సంఘం నాయకులు జూపల్లి కృష్ణ నివాసంలో తేనేటి విందు స్వీకరించి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. స్దానిక బొడ్రాయి సమీపంలో జూపల్లి వెంకటరమణ, ధనలక్ష్మీ దంపతుల కుమార్తె శ్రీవర్షిని చేవులకుట్టు వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. చిన్నారితో సరదగా మాట్లాడిన జీవన్‌లాల్ తన చరవాణిలో చిన్నారితో సెల్ఫీ దిగి ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ఐఆర్ఎస్ జీవన్‌లాల్ వెంట ఎంపీపీ మాలోత్ శకుంతలకిషోర్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్, ఆత్మకమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సంత ఆలయ చైర్మన్అడ్డగోడ ఐలయ్య, సర్పంచ్ మాలోత్ కిషోర్, మండల కోఆప్షన్ ఎండీ హనీఫ్, అజ్మీర, బిచ్చానాయక్, వాంకుడోత్ నరేష్, జూపల్లి కృష్ణ, బానోత్ కోటి, జూపల్లి రాము పాల్గొన్నారు.

# ఎస్సై సహకారంతో ఇద్దరు గిరిజనులకు కృత్రిమ చేతులు పంపిణీ

**కారేపల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త :**
వివిధ గ్రామాల్లో అవయవాలు కోల్పోయిన బాధితుల ఇబ్బందులను పరిశీలించి తనకు పరిచయమున్న వ్యక్తులను సంప్రదించి కృత్రిమ అవయవాలను కారేపల్లి ఎస్సై పి రామారావు అందజేశారు. ఈ సందర్బంగా ఎస్సై పి రామారావు అందించిన సహకారం పట్ల గిరిజన కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి..... ఎల్లేన్ మెడోస్ ప్రోస్సెటిక్ హ్యాండ్ ఫౌండేషన్ సహకారంతో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లా మంగళగిరిలో జరిగిన శిబిరంలో కారేపల్లి మండలానికి చెందిన ఇద్దరు గిరిజనులకు కృత్రిమ చేతులు అందజేశారు. మండలంలోని అప్పాయిగూడెం గ్రామానికి చెందిన ఆదివాసీ




మహిళా ఏర్పా సుశీల (60) గత 10ఏండ్ల క్రింద రైలు ప్రమాదంలో తన చేతిని కోల్పోయింది. ఇదే విధంగా బిక్యాతండాకు చెందిన బాణోత్ శ్రీరామ్ (12) అనే బాలుడు 2సంవత్సరాల క్రిందట విద్యుత్ షాక్ వలన చేతిని కోల్పోగా ఇద్దరు తమ దైనందిన కార్యకలాపాలకు తీవ్ర ఇబ్బందులు పడుతుండడం ఎస్సై గమనించారు. ఇటీవలన ఎన్నికల సందర్బంగా ఆయా గ్రామాలను సందర్శించినప్పుడు కారేలప్లి ఎస్సై పుష్పాల రామారావు వారి పరిస్దితి గమనించి గుంటూరు జిల్లాకు చెందిన రోటరీ క్లబ్ మంగళగిరి ప్రతినిధులను సంప్రదించి ఇద్దరు గిరిజనులకు ఆమెరికా నుండి దిగుమతి చేసి ఎల్ఎన్4 కృత్రిమ చేతులను అందించారు. ఈ సందర్బంగా ఇద్దరు గిరిజనులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లా మంగళగిరి వెళ్ళేందుకు వాహన సదుపాయాలను ఏర్పాటు చేశారు. ఒకవైపు బాధ్యతలు నిర్వహిస్తూ మరోవైపు సేవా కార్యక్రమాలో పాల్గొంటూ బాధిత కుటుంబాలకు తన వంతు సహకారాన్ని అందిస్తున్న ఎస్సై పనితీరు పట్ల మండల వాసులు అభినందలు తెలిపారు.

# రేవంత్‌రెడ్డి సారధ్యంలో అన్ని రంగాల అభివృద్ధి చెందుతుంది: రాందాస్‌నాయక్

**వైరా,డిసెంబర్10,ప్రభాతవార్త:**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని రాష్టం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అన్నారు. వైరా ఆర్‌టిసి బస్టాండ్‌లో మహిళలకు ఉచిత బస్సు సర్వీసును ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాజీవ్‌ఆరోగ్యశ్రీ రూ.10లక్షల పథకాన్ని ఎమ్మెల్యే, అడిషనల్ కలెక్టర్ సత్యప్రసాద్ ప్రారంభించారు. ఎమ్మెల్యే మహాలక్ష్మి పథకం, మహిళల ఉచిత బస్సు సర్వీస్ ప్రారంభించి మహిళలతో కలిసి బస్సులో



ప్రయాణించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాల్లో మొదటి దశగా జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియాగాంధి ప్రకటించిన మహాలక్షినమ పథకం, మహిళల ఉచిత బస్సు సర్వీస్, రాజీవ్‌ఆరోగ్యశ్రీ పథకం క్రింద రూ.10లక్షల ఆరోగ్యభీమా పథకం ప్రకటించి పేద ప్రజల హృదయాల్లో నిలిచిందని అన్నారు. రాష్ట ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృతనిశ్చయంతో ఉందని అన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రేస్ ప్రభుత్వం మహిళలు సంక్షేమం, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేసి మొదటిసారి వైరా నియోజకవర్గ కేంద్రానికి వచ్చిన సందర్భంగా అయ్యప్పస్వామి దేవాలయం వద్ద కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైరా పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు బొర్రా రాజశేఖర్, సూతకాని జైపాల్, చెరుకూరి కిరణ్, పొదిలి హరినాధ్, యడ్లపల్లి వీరయ్యచౌదరి, ఏదునూరి సీతారాములు, బోళ్ళ గంగారావు, దాసరి దానియేలు, ఏదునూరి శ్రీను, బత్తుల గీత, నాగి, ఫనితి శ్రీను, దార్న రాజశేఖర్, కాంగ్రేస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## వైరా ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నేతలు



**కారేపల్లి,డిసెంబర్ 10, ప్రభాతవార్త :**
వైరా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీతో గెలిచిన శాసనసభ్యులు మాలోత్ రాందాస్‌నాయక్‌ను వైరాలో ఆదివారం సింగరేణి మండల కాంగ్రెస్ నేతుల తోటకూరి రాంబాబు ఆధ్వర్యంలో కలిసి అభినందనలు తెలిపారు. శాసనసభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసి మొదటి సారిగా వైరా వచ్చిన ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నేతలు కలిసి అభివృద్ది పనులకు నిధులు మంజూరు అయ్యేలా చూడాలని కోరారు. మండలం నుండి 5,500లకు పైగా మెజార్టీతో ప్రజలు సంపూర్ణ మద్దతు ఇచ్చారన్నారు. నేతలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6గ్యారంటీలను తప్పనిసరిగా అమలు చేస్తుందన్నారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో గుండ్ల జగన్నాథం, వాంకుడోత్ బద్యానాయక్, సుమిత్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాను అభివృద్ధి పథంలో నడుపుతాం: భట్టీ, తుమ్మల, పొంగులేటి



**వైరా,డిసెంబర్10,ప్రభాతవార్త:**
వైరా నియోజకవర్గ కేంద్రంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క, రాష్ట మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకు కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతంపలికారు. ఈ సందర్భంగా వైరా రింగు రోడ్డు సెంటర్‌లో ముగ్గురు మంత్రులకు ఘనస్వాగతం పలికి గజమాలతో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మల్లు భట్టీవిక్రమార్క, రాష్ట మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలో కాంగ్రేస్ పార్టీని అధికారంలోకి వచ్చేందుకు కృషి చేసిన కార్యకర్తలకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



రాబోయే రోజుల్లో మరింత ఉత్సాహంతో కార్యకర్తలు పనిచేయాలని కోరారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తామని తెలిపారు. అన్ని రంగాల్లో అందరికి అభి వృద్ధి ఫలాలను అందజేసి చూపిస్తామని వారు తెలిపారు. వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేసి ప్రజల మన్ననలు సంక్షేమ రాజ్యంగా మారుస్తామని జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళతామని ఉపాధి హామీలు కల్పిస్తామని అన్నారు. ఇచ్చిన హామాలు నిలబెట్టుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, జిల్లా నాయకులు బొర్రా రాజశేఖర్, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, మండల కాంగ్రేస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, దార్న శేఖర్, ఏదునూరి సీతారాములు, చెరుకూరి కిరణ్, ఫనితి సైదులు, ఫణితి శ్రీను, ఏదునూరి శ్రీను, పొదిలి హరినాథ్, పువ్వాళ్ళ పద్మ, బత్తుల గీత, లక్ష్మీబాయి, మిట్టపల్లి నాగి, దాసరి దానియేలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాగమయి దయానంద్ దంపతులకు ఘన స్వాగతం



**పెనుబల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

కాంగ్రెస్‌పార్టీ తరఫున మొట్టమొదటి సారిగా సత్తుపల్లి మహిళా శాసనసభ్యురాలిగా ఎన్నికైన డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌కు ఆదివారం మండల పరిధిలోని వియం. బంజర్ ఆర్‌టిసి బస్టాండ్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, మహాలక్ష్మి పథకం ప్రారంభమైన సందర్భంగా రాగమయి దయానంద్ దంపతులు బస్‌లో ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి దయానంద్ సత్తుపల్లి నుండి బస్ ప్రయాణం చేస్తూ వియం. బంజర్ బస్టాండ్‌లో ఆగారు. ఈ సందర్భంగా రాగమయి దయానంద్‌కు పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలికి, ఎమ్మెల్యే గెలుపొందినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపి, పూలమాలలు, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నున్నా రామకృష్ణ, సోమరాజు సీతా రామారావు, మాధవరెడ్డి, కీసర శ్రీనివాసరెడ్డి, వంగా దామోదర్, బొర్రా కోటేశ్వరరావు, కర్రి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఎన్నికల్లో ఏఐటియుసిని గెలిపించండి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు




**సత్తుపల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త:**

సింగరేణిలో కార్మికుల సమస్యల పోరాటం కోసం పనిచేసే ఏఐటియుసి సంఘాన్ని గెలిపించుకోవాల్సిందగా ఆయా కార్మికులను జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ కోరారు. ఈనెల 27న సింగరేణి వ్యాప్తంగా జరుగుతున్న ఎన్నికల సందర్భంగా సత్తుపల్లిలోని ఏఐటియుసి కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని వైస్ ప్రెసిడెంట్ ధారా భీమయ్య అధ్యక్షతన ఆదివారం జరిగింది. కార్మికుల పక్షపాతిగా నిరంతరం కార్మికుల కోసం పోరాడే సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసీ) సంఘాన్ని గెలిపించాలని దండు కోరారు. సింగరేణిలో అధికార పార్టీ తొత్తుగా టిబిజికెఎస్ సంఘం కార్మిక హక్కులను సంస్థకు తాకట్టు పెట్టిందని, రానున్న ఎన్నికల్లో ఆ సంఘాన్ని చిత్తుగా ఓడించాలని సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ పిలుపునిచ్చారు. సింగరేణిలో వేల కోట్ల రూపాయల లాభాలలో ఉన్న కార్మికులకు 5వ తేదీ లోగా జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని, సంస్థను కేసీఆర్ జేబు సంస్థగా వాడుకొని ఖజానా ఖాళీ చేశారని వారు ఆరోపించారు. కార్మికులు విజ్ఞతతో ఆలోచించి సిపిఐ అనుబంధ సంఘంగా ఉన్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్‌ను గెలిపించుకోవడం ద్వారా కార్మిక హక్కులను, కార్మిక చట్టాలను కాపాడుకోవడానికి మరియు సింగరేణి ప్రైవేటీ కరణను అడ్డుకోవడానికి ఒక్క సింగరేణికార్మిక సంఘానికే సాధ్యమవుతుందని దండు ఆదినారాయణ, సముద్రాల సుధాకర్, ధారా భీమయ్యలు అన్నారు. ఈ కార్యక్రమంలో జేవీఆర్ ఓసీ, కిష్టారం ఓసీ ఫిట్ సెక్రటరీలు నర్సింహారావు, కిషోర్, రవి ప్రకాష్, కె. వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, నాగేశ్వరరావు, మోతీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## అతి వేగం ప్రమాదకరం

*- హెల్మెట్ ధరించండి.. ప్రమాదాలకు దూరంగా ఉండండి...*

*- ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి*



**కల్లూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

అతి వేగం ప్రమాదకరం అని, ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, ప్రమాదాలకు దూరంగా ఉండాలని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. ఆదివారం కల్లూరు పట్టణం, కృష్ణ యార్డ్, రవాణా శాఖా సత్తుపల్లి యూనిట్ కార్యాలయంలో రోడ్డు ప్రమాదాలు, నివారణ చర్యలు, పర్యావరణ పరిరక్షణ, మొక్కలు నాటుట, పంపిణీ కార్యక్రమాలు అనంతరం 25 హెల్మెట్‌లను బహుకరించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి అనంతరం రోడ్డు ప్రమాద జాగ్రత్తలపై పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్, రవాణ శాఖ అధికారులు, మత్స్యశాఖ అధికారులు, కాంగ్రెస్, సిపిఐ శ్రేణులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి బస్‌లో ప్రయాణం చేసిన ఎమ్మెల్యే రాగమయి



**కల్లూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు ఆదివారం సత్తుపల్లి ఆర్టిసి బస్టాండ్ నుంచి ప్రయాణం చేసి కల్లూరు ఆర్‌టిసి బస్టాండ్ వరకు ప్రయాణం చేసి వేలాది మంది మహిళలను, కాంగ్రెస్ శ్రేణులను కలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన మహాలక్ష్మి పథకం మహిళలకు ఉచిత బస్ ప్రయాణం గురించి వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, మండల నాయకులు పసుమర్తి చందర్‌రావు, ఏనుగు సత్యంబాబు, లక్కినేని కృష్ణ, రంగారెడ్డి, కాకర్ల రంగారావు, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ శ్రేణులు, సిపిఐ, టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## సత్తుపల్లి ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా "వందనపు "

### ఘనంగా జరిగిన ఆర్యవైశ్య సంఘం వనసామారాధన



**సత్తుపల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త:**

కార్తీకమాసం సందర్భంగా ఆదివారం మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా గ్రంథాలయం చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు మామిడి తోటలో ఆదివారం ఏర్పాటు చేసిన వన సమారాధన దిగ్విజయంగా జరిగింది. మండల నలు మూలల నుండి హాజరైన ఆర్యవైశ్య సంఘ సభ్యుల ఆధశ్వర్యంలో మండల మరియు పట్టణ యువజన సంఘం, సత్తుపల్లి గ్రేటర్ అధ్యక్షుడి ఎన్నికలో సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సత్తుపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా వందనపు సత్యనారాయణ, సత్తుపల్లి మహిళా మండలి అధ్యక్షురాలిగా గుండు రేణుక, సత్తుపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా సోమిశెట్టి శ్రీధర్ మండల యువజన సంఘం అధ్యక్షుడిగా చిట్లూరి నారాయణ గుప్తా, పట్టణ యువజన అధ్యక్షుడిగా చవ్వా సన్ని, వాసవి క్లబ్ గ్రేటర్ అధ్యక్షులుగా పసుమర్తి గోపాలరావులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతనంగా ఎన్నుకున్న మండల అధ్యక్షులు వందనపు సత్యనారాయణ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను పరిష్కరించడంతో పాటు ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు. అదే విధంగా రాష్ట్రంలో ఆర్యవైశ్యుల కార్పొరేషన్ ఏర్పాటు కోసం కృషి చేస్తామని ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు సోమిశెట్టి శ్రీధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు కొత్తూరు ప్రభాకర్‌రావు, గుడిమెట్ల గాంధీ, గంగిశెట్టి జగదీష్ కుమార్, మొరిశెట్టి సాంబ, గుండు ఉమా, వనమా వాసు, నడిపల్లి లక్ష్మీనారాయణ, రతికంటి సత్యంబాబు, ధార కృష్ణారావు, కొత్తూరు కోటేశ్వరరావు, ఏపూరి పురుషోత్తం, చిత్తులూరి సాయిరామ్, లక్ష్మీ తులసి, యామిని, మంజుల, వాసంతి, మౌనిక తదితరులు హాజరైన వారిలో ఉన్నారు. .

## ఎమ్మెల్యేను కలిసిన ఏసిపి



**సత్తుపల్లి, డిసెంబర్ 10, ప్రభాతవార్త:**

సత్తుపల్లి నూతన ఎమ్మెల్యేగా ఎన్నికైన డా. మట్టా రాఘమయి దయానంద్‌ను కల్లూరు ఏసిపి బొజ్జా రామానుజం, సిఐ జె. మోహన్‌బాబులు ఆదివారం ఆమె స్వగృహానికి వెళ్లి మర్యాధపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షం

**కల్లూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

ఇటీవల మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో చేతికి అందుతున్న పంట తీవ్రంగా నష్టపోతున్న రైతులను ఆదివారం సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్ పరిశీలించి, పంట తీవ్రత, ఆర్థిక నష్టం గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులతో, పంట నష్ట పోయిన రైతులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని, అన్ని విధాల కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

# ఆలయాల్లో ఆకాశ దీపోత్సవం

*నడిగూడెం, డిసెంబర్ 10 ప్రభాతవార్త*

కార్తీక మాసంలో భాగంగా మండలంలోని పలు ఆలయాల్లో ఆదివారం ఆకాశ దీపోత్స వ కార్యక్రమాన్ని ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రమిదల్లో ఒత్తులు, నూనె వేసి దీపాలను వెలిగించారు. నడిగూడెం, రత్నవరం, సిరిపురం, వేణుగోపాలపురం గ్రామాల్లోని శ్రీ కోదండరామస్వామి ఆలయాల్లో ఆకాశ దీపోత్స వం అత్యంత వైభవంగా చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్య లో కార్యక్రమంలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులయ్యారు. కార్తీక మాసంలో దీపాలను వెలిగిస్తే పుణ్య ఫలితాలు కలుగుతాయనే ఉద్దేశ్యం తో భక్తులు వేడుకల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రుల వుతున్నారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

# మృతుడు వెంకటేశం కుటుంబానికి అర్థిక సహాయం

...గౌడ సంఘం


*చండూరు,10డిసెంబర్,ప్రభాతవార్త:*



నిరుపేద కుటుంబానికి చెందిన బోడ వెంకటేశం ఇటీవల మరణించడంతో ఆ కుటుంబానికి గౌడ కుటుంబ సభ్యుల సహకారంతో ఆదివారం 30వేల రూపాయలు,50కిలోల బియ్యం గౌడ సంఘం ఆధ్వర్యంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో చండూరు గౌడసంఘం అధ్యక్షుడు భీమనపల్లి శేఖర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి మోగుదాల శేఖర్ గౌడ్, గౌడ కుటుంబ సభ్యులు బొమ్మగాని కృష్ణయ్య,బోడ వెంకటేశం, బోడ భిక్షమయ్య, మొగుదాల చిన్న ధశరథ,అనంతుల అశోక్, పందుల సత్యం, పందుల వెంకన్న, పాలకూరి శీను, చనగాని కిరణ్, బొమ్మగాని కిరణ్, చనగాని శేఖర్,మారగోని ఆంజనేయులు, బోడ శ్రీధర్, బొల్లపెల్లి శీను, బోడ లింగస్వామి,బోడ మోహన్,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

*చండూరు,10డిసెంబర్,ప్రభాతవార్త:*



మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిని ఆదివారం స్థానిక పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు, దోటి వెంకటేష్ యాదవ్,నల్లగంటి మల్లేశం, అనంత చంద్రశేఖర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కార్తీక ఆకాశదీపోత్సవములు

*మేళ్ళచెరువు డిసెంబర్ 10 ప్రభాతవార్త*

శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభుశంభులింగేశ్వరస్వామి ఆలయంలో, శ్రీకళ్యాణ వెంకటేశ్వరసా ్వమి ఆలయంలో,శ్రీనగర్ కాలనీలోని శ్రీదేవి భూదేవిసమే త శ్రీకళ్యాణ వెంకటేశ్వరసా ్వమి ఆలయంలో,స్థానికంగా ఉన్న అన్ని దేవాలయాల్లో ఆదివారం కార్తీక మాసోత్స వాల కార్య క్రమాలలో భాగంగా కార్తీక ఆకాశ దీపోత్స వములు, దీపప్రార్ధనలు, కారీ ్తకదామోదర అభిషేకములు, అర్చనలు, గుడిసేవలు, అనేక సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ కా ర్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, శివవిష్ణువర్ధన శర్మ, శివధనుంజయశర్మ,యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, సురేంద్రశర్మ, సుధాకరశర్మ, సుదర్శనం ప్రసా దాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రఘుకుమార్‌కు జాతీయపురస్కారం ప్రదానం



*కామేపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల జాస్తిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న జిందం రఘుకుమార్ వాస్తు జ్యోతిష్య రంగంలో ఉన్నత చదువులు చదివి విశిష్ట సేవలు అందించినందుకు గాను తెలుగు వెలుగు సాహితి వేదిక సంస్థ మహానంది జాతీయ గౌరవ పురస్కారంఆదివారం ప్రధానం చేసి ఘనంగా సత్కరించారు.విజయవాడలోని బాలోత్సవ్ భవనంలో ఈ సన్మాన కార్యక్రమం జరిగిందని ఆ సంస్థ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ పాలోజు రాజ్‌కుమార్ ఆచార్యులు తెలిపారు.వాస్తు జ్యోతిష్య రంగంలో ఉన్నత విద్యలు చదివి ఎంతో మందికి సేవలు అందించి సలహాలు, సూచనలు చేసి మంచి భవిష్యత్తుతో తీర్చిదిద్దినందుకు విశిష్ట సేవలు అందించినందుకు జిందం రఘుకుమార్ మహానంది జాతీయ గౌరవ పురస్కారంను అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముచ్చర్ల గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు, జిల్లా తెలుగు వెలుగు సాహితి వేదిక సంస్థ అధ్యక్షులు పాల్గొని పంచల పోలయ్య అభినందనలు తెలిపారు.

# ఊట్కూరు, గాదెపాడు బస్ సర్వీస్‌లను కొనసాగించండి

*కామేపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:*




కామేపల్లి మండలం ఊట్కూరు, గాదెపాడు బస్ సర్వీసులను ఖమ్మం డిపో ఆర్టీసీ అధి కారులు మరిచారు. గత 5వారాలుగా బస్ సర్వీ సులు రాకపోవడంతో ప్రయాణీకులు, వ్యాపారులు, విద్యార్ధు లు, ప్రజలు, అధికా రులు, ఉద్యోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.తక్షణమే ఆర్టీసీ అధికారులు స్పందించి నిలిపి వేసిన బస్ సర్వీసులను కొనసాగించి అవస్థలను నివారించాలని ప్రయాణీకులు, మండల ప్రజలు ఆదివారం డిమాండ్ చేశారు.లేని ఎడల ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

# గ్రామాలకు బస్సులను పునరుద్ధరించాలి

*నడిగూడెం, డిసెంబర్ 10 ప్రభాతవార్త*

గ్రామాలకు పల్లెవెలుగు బస్సులను పునరుద్ధరించి ప్రయాణీకులకు సౌకర్యం కల్పించాలని పలువురు కోరుతున్నారు. రా ష్ట్ర ప్రభుత్వం పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు, బాలికలు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించడంతో గ్రామాలకు బస్సులను పునరుద్ధరించాలని కోరుతున్నారు. ప్రస్తుతం మండలంలోని వివిధ గ్రామాలకు పల్లెవెలుగు బస్ సౌకర్యం లేకపోవడంతో ప్రయాణీకులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ఈ క్రమంలో బస్సులను నడిపితే సౌకర్యంగా ఉంటుందని అంటున్నారు. మారుమూల గ్రామాల నుండి సూర్యాపేట, కోదాడ వెళ్లాలంటే బరాఖత్‌గూడెం వరకు ప్రైవేట్ వాహనాల్లో వచ్చి ఆర్టీసి బస్సులను ఎక్కాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో ఇబ్బందులు కలుగుతున్నాయని ప్రయాణీకులు వాపోతున్నారు. బస్సుల స ంఖ్యను పెంచితే మారుమూల గ్రామాలకు సైతం బస్సులను నడిపే అవకాశం ఉంటుంది. ఇప్పటికే ఆర్టీసి బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేసే వారి సంఖ్య పెరిగింది. గ్రామలకు కూడా పూర్తి స్థాయిలో బస్సులను నడిపితే సౌకర్యంగా ఉండడంతో పాటు ఇబ్బందులు తొలగనున్నాయి.

# సెమీ క్రిస్మస్ వేడుకలు

*నడిగూడెం, డిసెంబర్ 10 ప్రభాతవార్త*

మండలంలోని సిరిపురం గ్రామంలో ఆదివారం ముందస్తుగా సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. క్యాండిల్ సర్వీస్ ఏర్పాటు చేశారు. ఫాస్టర్ కె. సురేష్ వాక్యోపదేశం చేస్తూ ఏసుక్రీస్తు మానవాళి మధ్య శాంతి, కరుణ, సహోదర ప్రేమను నెలకొల్పేందుకు ఈ లోకానికి వచ్చారన్నారు. క్రిస్మస్ వేడుకల ప్రాధాన్యతను తెలియజేశారు. కరుణ, శాంతి, ప్రేమను కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్‌కుమార్, నగేష్, అబ్రహాం తదితరులు పాల్గొన్నారు.




# నెలనెలా వైద్య శిబిరం విజయవంతం



*నేలకొండపల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:*

అమరజీవి నూతక్కి గంగాధరరావు సేవా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు ఉచితంగా నిర్వహించిన నెలనెలా వైద్య శిభిరం సంపూర్ణంగా విజయవంతమైంది. ఈ వైద్య శిభిరంలో దాదాపు 162 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో 124 మంది రోగులకు షుగర్, బిపి, ఇతర వైద్య సేవలను ప్రముఖ వైద్యులు డాక్టర్ కొల్లి అనుదీప్, (ఎండి జనరల్), చెవి, ముక్కు, గొంతు ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ గుడిపూడి రాజేష్, డాక్టర్ హస్నద్‌బాబా వైద్య పరమైన సేవలను అందచేసారు. అలాగే, 38 మంది రోగులకు శరత్ మ్యాక్స్ విజన్ వారు కంటి వైద్య పరీక్షలు చేసారు. స్దానిక ప్రభుత్వ హస్పిటల్ ల్యాబ్ టెక్నీషియన్ ఈగ అనీల్‌కుమార్, స్దానిక వసుంధర ఒకేషనల్ నర్సి ంగ్ విద్యార్దులు రోగులకు మందుల పంపిణీ, రక్త పరీక్షలు చేసారు. ఈ వైద్య శిభిరంలో గామీణ వైద్యులు బండి పుష్పలత, బండారుపల్లి నాగేశ్వరరావు, తానీషా రోగులకు బిపి వైద్య పరీక్షలు చేసారు. ఈ కార్యక్రమంలో అమరజీవి నూతక్కి గంగాధరరావు సేవా కమిటీ కన్వీనర్ ఏటుకూరి రామారావు, సేవా కమిటి బాధ్యులు కేవి రామిరెడ్డి, గుడవర్తి నాగేశ్వరరావు, వల్లంచెట్ల భాస్కరరావు, దండా సూర్యనారాయణ, మంకెనపల్లి నర్సి ంహారావు, ఎస్‌కే.జమాల్, ఎస్‌కే.రహీం, నాగేశ్వరరావు, అపర్ణ, సతీష్ , భార్గవ, దండా సైదారావు, బొడ్డు బాబూరావు, సామాల మల్లిఖర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటికి కాంగ్రెస్ శ్రేణుల ఘన స్వాగతం



*తిరుమలాయపాలెం, డిసెంబర్ 10, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తిరగడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాకి మొట్టమొదటిసారిగా రావటంతో మండల నాయకులు ఘన స్వాగతం పలికారు. జిల్లాలోని 10స్దానాలుగాను 9స్దానాల్లో గెలుపొందిన విజయ బావుటా ఎగిరేసిన నాయకులు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులు మొట్టమొదటిసారిగా జిల్లా ఉమ్మడి వస్తున్న సమయంలో నాయకన్‌గూడెం వద్ద భారీగా మంత్రులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు ఎంతో ఆదరించి ఘన స్వాగతం పలికిన వారందరికీ పెరుపేరునా ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కొలువుతీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే 6గ్యారంటీల్లో భాగంగా ఆర్టీసీ బస్సులో మహిళకలు ఉచిత ప్రయాణం ఆరోగ్యశ్రీ రూ. 10లక్షలు వర్తింపు ప్రవేశపెట్టి భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని ఎన్నికల మెనిఫెస్టోలో పెట్టిన సంక్షేమ పథకాలను ప్రభుత్వం కిలువైన 2రోజులకే అమలు చేసిన ఘనత కాంగ్రెస్‌లో దక్కుతుందని ఆయన అన్నారు. మిగతా హామీలు కూడా అతి త్వరలో అమలు చేస్తామని ప్రతిపక్ష పార్టీలు ఎన్నికుట్రలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకోవడం ఎంతో సంతోషదాయకమన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రానున్న రోజుల్లో మరో కోనసీమగా మార్చే బాధ్యత మాదే అని...త్రాగునీరుకు సాగునీరుకు ఏలాంటి డోకా ఉండదని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేసి తీరుతాం





## చెప్పినట్లుగానే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాలు

### మంత్రులు భట్టి, తుమ్మల, పొంగులేటి

### ఖమ్మంలో మహాలక్ష్మీ పథకం ప్రారంభం

**ఖమ్మం, డిసెంబర్ 10, ప్రభాతవార్త :**

ఖమ్మం పాత బస్టాండ్‌లో మహాలక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ బస్సును రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహాకార శాకల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ, హౌజింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు ఆదివారం ప్రారంభించారు. ఖమ్మం పాత బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం ప్రయాణీకులను ఉద్దేశించి మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తొలి 100రోజుల్లో ఇచ్చిన 6గ్యారంటీలు హామీలను అమలు చేస్తామని ఇచ్చిన మాటను విశ్వసించి రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల కోసమే సంపద సృష్టిస్తామని, రాష్ట్ర వనరులు రాష్ట్ర అభివృద్ధికి వెచ్చిస్తామని ఆయన తెలిపారు. సంపద సృష్టించి ప్రజలకు పంచుతామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రకటించిన 6గ్యారంటీలలో అధికారంలోకి వచ్చిన 2రోజుల్లోనే 2గ్యారంటీలు అమలు చేసి చూపించామన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని చెప్పినట్లుగానే తూచ తప్పకుండా అమలు చేస్తున్న దానికి మీరే సాక్ష్యమని ఆయన అన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధి కొరకు కంకణ బద్ధులమై పనిచేస్తామన్నారు. కొలువులు, ఇండ్లు, నీటి పారుదల, ఇంటి స్థలాలు, పోడు భూముల సమస్యల పరిష్కారం కొరకు ప్రజల అధికారుల చుట్టూ కాళ్ళు అరిగేలా తిరగాల్సిన దుస్థితి ఇక ఉండదని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రగతిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తామని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.... ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అధికారంలోకి రాగానే అమలు చేస్తామన్న 6గ్యారంటీల్లో 2 గ్యారంటీలను 2రోజుల్లోనే అమలు చేశామని, మిగతా గ్యారంటీలు త్వరలోనే కార్యరూపం దాల్చుతాయన్నారు. అనంతరం రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార శకల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ... 6గ్యారంటీల ద్వారా ప్రజలకు ఇచ్చిన భరోసాలో 2రోజుల్లోనే 2 గ్యారంటీలను అమలు చేశామన్నారు. శనివారం నుండి ఆర్టీసీ బస్సుల్లో ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. నిరుపేదల ఆర్యోగ్య రక్షణకు, రూ. 5లక్షల పరిమితి ఉన్న ఆరోగ్యశ్రీని రూ. 10లక్షలకు పెంచుతూ రాజీవ్ ఆరోగ్యశ్రీని అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్ వారియర్, టీఎస్ ఆర్టీసీ ఆర్ఎం వెంకన్న, డీఆర్డీవో విద్యాచందన, డిడబ్ల్యూవో సుమ, అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్ ఆరోగ్యశ్రీ సాయాన్ని రూ. 10లక్షలకు పెంచాం

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోస్టర్లను ఆవిష్కరించిన ముగ్గురు మంత్రులు

**ఖమ్మం,డిసెంబర్ 10, ప్రభాతవార్త :**



ఇచ్చిన మాట ప్రకారం 6గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేస్తామని రాష్ట్ర మంత్రులు ఆదివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు జిల్లాలో పర్యటించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరావ్త ముగ్గురు కీలక నేతలు మంత్రుల హోదాలో తొలిసారి ఖమ్మం జిల్లాకు వచ్చి కూసుమంచి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ సాయాన్ని రూ. 10లక్షలు పెంచుతూ విడుదల చేసిన పోస్టర్లను ఆవిష్కరించారు. ప్రమాణస్వీకారం చేసిన 2 రోజుల్లోనే ఇచ్చిన 6గ్యారంటీల్లో 2గ్యారంటీలు అమలు చేశామన్నారు. మంత్రుల ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలిసారిగా ఖమ్మం జిల్లాకు చేరుకున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలను ఖమ్మం జిల్లా సరిహద్దు నాయకన్ గూడెం సమీపంలోని టోల్‌గేట్ వద్ద భారీ గజమాలతో అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. మంత్రుల నాయకన్ గూడెం బస్టాండ్ సెంటర్‌లోని జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్ వారియర్, జిల్లా వైద్య ఆరోగ్య ధికారిణి బి మాలతి, అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మేమేం పాపం చేసాం



### -మారాయిగూడెం - ఆర్లగూడెం బస్సు సర్వీసు పునరుద్ధరించాలి

### -మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏజెన్సీ మహిళలకు కల్పించాలి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని మహిళలకు ఆర్టీసీ సర్వీసులో మహిళలకు ఉచితంగా ప్రయాణించేందుకు అనుమతి ఇచ్చిందని, కానీ దుమ్ముగూడెం మండలంలోని ఏజెన్సీ ప్రాంతంలో మహిళలు మాత్రం మేము ఏం పాపం చేశాం .. ఏజెన్సీ గ్రామాల్లో తిరిగే బస్సు సౌకర్యాన్ని గతంలో అధికారులు తొలగించడంలో ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసే సౌకర్యాన్ని కోల్పోయామని దుమ్ముగూడెం మండలంలోని ఆర్లగూడెం, మారాయిగూడెం, చెరుపల్లి తదితర గ్రామాలకు చెందిన ఆదివాసీ మహిళలు వాపోతున్నారు. గతంలో భద్రాచలం ఆర్టీసీ డిపో నుండి మారాయిగూడెం ఆర్లగూడెం మీదుగా లక్ష్మీనగరం గ్రామం వరకు సుమారు 15 గ్రామాలను కలుపుతూ ఆర్టీసీ బస్సు సర్వీసును సంబంధిత అధికారులు నడిపే వారు. గత కొంతకాలంగా ఆర్లగూడెం సర్వీసును రద్దు చేయడంతో దుమ్ముగూడెం మండలంలోని ఏజెన్సీ గ్రామాలకు చెందిన ఆదివాసీ ప్రజలు బస్సు సౌకర్యం లేక ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తుంది. దీంతో అధిక చార్జీలు చెల్లించి భద్రాచలం, దుమ్ముగూడెం హెడ్ క్వార్టర్‌కు వివిధ పనుల నిమిత్తం వెళ్ళాల్సి వస్తుందని, ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సులో మహిళలకు కల్పించిన ఉచిత బస్సు సర్వీసు పథకానికి ఏజెన్సీ ప్రజలు నోచుకోలేకపోతున్నామని వాపోతున్నారు. ఏజెన్సీ గ్రామాలు అభివృద్ధి చెందక ఏజెన్సీలో ఉన్న ప్రజలకు తగిన రవాణా సౌకర్యం లేక ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలు ఏజెన్సీ గ్రామాలలో అమలు కాక అనేక ఇబ్బందులు పడుతున్నామని, ప్రభుత్వం ఆర్టీసీ బస్సులో మహిళలు ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పించినందున ఆర్లగూడెం బస్సు సర్వీసును భద్రాచలం ఆర్టీసీ డిపో అధికారులు పునరుద్దరించాలని, తద్వారా ఉచిత బస్సు సౌకర్యాన్ని ఏజెన్సీలో ఉన్న ఆదివాసీ మహిళలకు చేరువయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఈ ప్రాంత ఆదివాసీ మహిళలు కోరుకుంటున్నారు. భద్రాచలం - చర్ల ప్రధాన రహదారిపై వెళ్తున్న ఆర్టీసీ సర్వీసుల్లో ఉచితంగా మహిళలు ప్రయాణిస్తుంటే మా ప్రాంతం గ్రామాల్లోకి పనుల నిమిత్తం వెళ్ళాలంటే బస్సు సౌకర్యం లేక పథకాన్ని కోల్పోతున్నామని పలువురు ఆదివాసీ మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఏదేమైనా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కల్పించిన ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని ఏజెన్సీ లోని ప్రజలకు అందాలంటే దుమ్ముగూడెం మండలంలోని అధిక గ్రామాలను కలుపుకుంటూ గతంలో నడిపిన మారాయిగూడెం, ఆర్లగూడెం బస్సు సర్వీసును పునఃరుద్ధరించి ప్రభుత్వ పథకం ఏజెన్సీ మహిళలకు అందుబాటులోకి తేవాలని ముక్తకంఠంతో ఆదివాసీ మహిళలు కోరుకుంటున్నారు.

## నేడు భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో గోదావరి నదీ హారతి

**భద్రాచలం ప్రభాతవార్త:**



డిసెంబర్ 11వ తేదీ కార్తీక సోమవారం మాస శివరాత్రి సందర్భంగా భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో భద్రాద్రి దివ్య క్షేత్రంలో జీవనది పావన గోదావరి నదికి భక్తి శ్రద్ధలతో కర్పూర హారతి నిర్వహించనున్నారు. సోమవారం సాయంత్రం ముందుగా గోదావరి మాతకు అష్టోత్తర పూజలు నిర్వహించి చీర జాకెట్టు పసుపు కుంకుమ పూలు, గాజులు, పట్టు వస్త్రాలు గోదావరి నదిలో నిమజ్జనం చేయడం జరుగుతుందని, ఆయురారోగ్య ఐశ్వర్యాలతో పాడిపంటలతో ప్రజలను చల్లగా చూడమని గోదావరి మాతకు కర్పూర హారుతులు ఇవ్వడం జరుగుతుందని పురోహిత సంఘ సభ్యులు పేర్కొన్నారు. అనంతరం గోదావరి మాతకు నైవేద్యం పెట్టి ఆ ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేయడం జరుగుతుందని, కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గోదావరి మాత శుభాశీస్సులు పొందగలరని భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం వారు తెలియజేశారు.